Happy Work Anniversary. 1St Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 234 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 23 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 234 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 23 July 2025 PAGES : 8 PRICE : 3/-

## మన ఆయుధాల వైపు ప్రపంచం చూపు: మోదీ

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 22)**

ఆపరేషన్ సిందూర్‌తో మన సైనికుల సత్తాను చూశామని, మన దేశంలో తయారైన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి కనిపిస్తోందని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. సోమవారం పార్లమెంటు సమావేశాలకు ముందు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆపరేషన్‌లో వందశాతం లక్ష్యాలు సాధించామని, కచ్చితత్వంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని చెప్పారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. -మిగతా 2లో



# ధన్‌ఖడ్ రాజీనామా.. కారణాలు అవేనా..?



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 22)**

ఉపరాష్ట్రపతిగా ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ రాజీనామా చేస్తూ జగదీప్ ధన్‌ఖడ్ తీసుకున్న అనూహ్య నిర్ణయం దేశ రాజకీయాల్లో సంచలనం రేపింది. అనారోగ్య కారణాలతోనే రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నప్పటికీ విపక్షాలు మాత్రం అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ వ్యవహారంపై అధికార కూటమి నేతలు మౌనం వహించగా.. ప్రధాని సహా పలువురు ఇప్పుడిప్పుడే స్పందిస్తున్నారు. ఈ క్రమంలోనే ఉపరాష్ట్రపతి పదవి నుంచి వైదొలగడంపై పలు విశ్లేషణలు తెరమీదకు వచ్చాయి.

**నీతీశ్ కుమార్ కోసమే..?**

బిహార్ ముఖ్యమంత్రిగా ఉన్న నీతీశ్ కుమార్‌ను తదుపరి ఉపరాష్ట్రపతిగా చేయాలన్న ఉద్దేశంతోనే ధన్‌ఖడ్ రాజీనామా చేశారనే చర్చ నడుస్తోంది. భాజపా నేతలు చేస్తున్న ప్రకటనలు దీనికి మరింత బలాన్ని -మిగతా 2లో

## ఏడాది పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారు

### ఏపీ మంత్రి నారాయణ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)**

పెడన మున్సిపాలిటీలో డ్రెయిన్ల నిర్మాణానికి రూ.2కోట్లు, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనుల పూర్తికి రూ.25లక్షలు విడుదల చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. పెడనలో సుపరిపాలన- తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లిన మంత్రి.. ప్రభుత్వ పథకాలను వివరించారు.

ఏడాది ప్రభుత్వ పాలనపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారని నారాయణ తెలిపారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా రూ.10లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్ళిపోయిందని విమర్శించారు. సీఎం చంద్రబాబుకు ఉన్న అనుభవంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని, ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. తల్లికి వందనం పథకం కింద రూ.10 వేల కోట్లు ఖర్చుపెట్టామని చెప్పారు. కేంద్రం పీఎం కిసాన్ నిధులు విడుదల చేసే రోజే అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించేలా ముందుకెళ్తున్నామని వెల్లడించారు. పెడనలో వచ్చే రెండేళ్లలో అందరికీ తాగునీరు అందించేలా రూ.91.18 కోట్లతో పనులు చేపడుతున్నామని చెప్పారు.

## నీతీశ్‌ను సాగనంపేందుకు కుట్ర: ఆర్జేడీ

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 22)**

బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్‌ను అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే మార్చేందుకు వీలుగా ధన్‌ఖడ్‌తో భాజపా రాజీనామా చేయించిందని ప్రతిపక్ష ఆర్జేడీ (రాష్ట్రీయజనతాదళ్) ఆరోపించింది. నీతీశ్‌ను తప్పించి సొంత పార్టీ వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేయాలని భాజపా ఎదురు చూస్తోందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఖాయం కావడంతో.. వారిలో నిరాశ పెరిగిపోయిందని అసెంబ్లీలో ఆర్జేడీ చీఫ్ విప్ అక్తారుల్ ఇస్లాం షహిన్ పేర్కొన్నారు. ఆంగ్లవార్తా సంస్థ పీటీఐతో మాట్లాడుతూ "చాలా కాలం క్రితం ఓ సీనియర్ భాజపా నాయకుడు నీతీశ్‌ను తప్పించే అంశానికి మద్దతుగా మాట్లాడారు. ఇక కేంద్ర మాజీ మంత్రి అశ్వినీకుమార్ చౌబే మరో అడుగు ముందుకేసి.. నీతీశ్‌ను ఉప ప్రధాని చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో తాజాగా ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామాలో భాజపా కుట్ర ఉందని తేలింది. ఉపరాష్ట్రపతి -మిగతా 2లో




## ధన్‌ఖడ్ రాజీనామాకు ఆమోదం.. ప్రధాని మోదీ స్పందన

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 22)**

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోం మంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేయగా.. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. -మిగతా 2లో



## ఏపీలో జిల్లాలు, మండలాల పేర్ల మార్పులపై మంత్రివర్గ ఉపసంఘం




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)**

ఏపీలో జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దుల పేర్లు మార్పులు చేర్పుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వీటిపై అధ్యయనం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో సభ్యులుగా ఏడుగురు మంత్రులను నియమించింది. వీరిలో అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ ఉన్నారు. దీనికి కన్వీనర్‌గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉపసంఘంలోని మంత్రులు పరిపాలనా సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని తెలిపింది.

జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘానికి ప్రభుత్వం సూచించింది. సామాజిక, ఆర్థిక, అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశించాలని, జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సరిహద్దులు -మిగతా 2లో

## విజయవాడ, గన్నవరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన మంత్రి నాదెండ్ల మనోహర్

**పౌర సరఫరాల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా తనిఖీలు**

**బియ్యం బస్తాల ప్యాకింగ్ ల పరిశీలన**

**తన ఫోన్ తో స్కాన్ చేసి వివరాలు తెలుసుకున్న నాదెండ్ల**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)**



ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈరోజు విజయవాడలోని గొల్లపూడి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని సివిల్ సప్లై గోడౌన్‌ను, అలాగే గన్నవరం సివిల్ సప్లై గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పౌర సరఫరాల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడమే లక్ష్యంగా ఈ తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 41,091 పాఠశాలలు మరియు 3,800 సంక్షేమ హాస్టళ్లకు మధ్యాహ్న భోజన పథకం కింద 25 కిలోల బస్తాల్లో బియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు. ఈ పథకాన్ని మరింత మెరుగుపరచడానికి ప్రతి బియ్యం బస్తాపై క్యూఆర్ కోడ్ ముద్రించడం జరుగుతోందని, దీనికి చిన్నారులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వస్తోందని ఆయన అన్నారు.విజయవాడ ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి ఇబ్రహీంపట్నం, విజయవాడ అర్బన్, విజయవాడ రూరల్ పరిధిలోని 378 చౌక ధరల దుకాణాలకు బియ్యం సరఫరా అవుతోంది. గన్నవరం రైస్ గోడౌన్ నుంచి గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాల్లోని 103 చౌక ధరల దుకాణాలకు సరఫరా జరుగుతోంది. ఈ నేపథ్యంలో, మంత్రి గోడౌన్‌లోని మధ్యాహ్న భోజనానికి అందించే బియ్యం బస్తాల ప్యాకింగ్‌లను నిశితంగా పరిశీలించారు. బియ్యం బస్తాపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తన ఫోన్ ద్వారా స్వయంగా స్కాన్ చేసి, వివరాలు సరిగ్గా వస్తున్నాయో లేదో తనిఖీ చేశారు. బఫర్ గోడౌన్ నుంచి వచ్చిన స్టాక్‌ను దిగుమతి చేసుకున్న తర్వాత, మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ నుంచి డీలర్లకు ఎగుమతి చేసేటప్పుడు ప్యాకింగ్‌లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని హమాలీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. బియ్యం బస్తా ప్యాకింగ్, బియ్యం నాణ్యత, గోడౌన్ పరిసరాల పరిశుభ్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని, ఇందులో ఏమైనా పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తప్పవని అధికారులను మంత్రి హెచ్చరించారు. తూకం, ఆయిల్ ప్యాకెట్లను కూడా ఆయన స్వయంగా తనిఖీ చేశారు. గత మూడు నెలల స్టాక్ రిజిస్టర్లను -మిగతా 2లో

## ఉపరాష్ట్రపతి 'అనూహ్య రాజీనామా'పై కేంద్రం క్లారిటీ ఇవ్వాలి: ఆప్ డిమాండ్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 22)**

ఇంకా దాదాపు రెండేళ్లకు పైగా పదవీ కాలం ఉండగానే ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్‌రాజీనామా చేయడం దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. అనారోగ్య కారణాలతోనే తాను రాజీనామా చేసినట్లుగా ఆయన పేర్కొన్నప్పటికీ విపక్షాలు మాత్రం పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఉపరాష్ట్రపతి అకస్మాత్తుగా రాజీనామా చేయడంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆప్ డిమాండ్ చేసింది. ఇది చాలా తీవ్రమైన అంశంగా పేర్కొంది. ఈ మేరకు ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ దిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ మౌనం, ప్రధాని నరేంద్ర మోదీ ఆలస్యంగా స్పందించడంపై పలు సందేహాలు లేవనెత్తారు. "రాజీనామా చేసిన తర్వాత చాలా సేపటికి ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్'లో పోస్టు పెట్టడం అంతా చూశాం. ఈ జాప్యం ధన్‌ఖడ్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఒప్పించే -మిగతా 2లో



## ఐటీ కంపెనీలు మంగళగిరికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి: లోకేశ్

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)**

మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై మంత్రి నారా లోకేశ్ అధికారులతో సమీక్ష చేపట్టారు. ఐటీ, ఇతర కంపెనీలు మంగళగిరికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. మంగళగిరిలో 50 వేల మంది పనిచేసేందుకు అవకాశం ఉందన్నారు. రెండో విడత ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



## కొష్టాలపల్లిలో బీజేపీ కరపత్రాల ప్రచారం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 22)

నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సుపరిపాలనలో అమలైన పథకాలను ప్రజలకు వివరించే ఉద్దేశంతో బీజేపీ నాయకులు పొదిలి పక్కన ఉన్న కోష్టాలపల్లి గ్రామంలో ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మైనార్టీ కోకన్వీనర్ ఎస్‌డి ఖాదర్ భాషా, మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్, సీనియర్ నాయకులు పువ్వాడ నారాయణ, మాజీ మండల అధ్యక్షుడు సూ.రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల యోజన, ముద్రా లోన్, హర ఘర్ జల్ వంటి పథకాల గురించి ప్రజలకు వివరించి కేంద్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.

## ఎన్‌ఎస్‌యుఐని నిషేదించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఒంగోలు శాఖ ఆధ్వర్యంలో స్థానిక లాయర్ పేట్‌లో మంగళవారం ఎన్‌ఎస్‌యుఐ నాయకుడి ఉదిత్ ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. నిన్న ఒడిస్సా ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఉదిత్ ప్రధాన్ 19 ఏళ్ల విద్యార్థిని తిన్నాడానికి కాంటీన్‌కి తీసుకొని వెళ్లి కూల్ డ్రింక్‌లో మత్తుమందు కలిపి 19 ఏళ్ల విద్యార్థినికి ఇచ్చి తాపించి వేధిస్తూ అత్యాచారం చేయడం జరిగిందని, ఏబీవీపీ దీనిని తీవ్రంగా ఖండిస్తు ఎన్‌ఎస్‌యుఐ ఒడిస్సా అధ్యక్షుడు ఉదిత్ ప్రధాన్‌ను వెంటనే కఠినంగా శిక్షించాలని ఏబీవిపీ డిమాండ్ చేస్తుందన్నారు. ఇలాంటి తప్పుడు కార్యక్రమాలు చేస్తున్నటువంటి ఎన్‌ఎస్‌యుఐని వెంటనే దేశంలో నిషేధం చేయాలని ఏబీవీపీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆ యొక్క విద్యార్థినికి వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఒడిస్సా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కన్వీనర్ గురునాథ్, ఒంగోలు నగర సహాయ కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, అయ్యప్ప, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పందలపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

### టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 22)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి రథసారధిగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాల్గోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పరిపాలన మొదలుపెట్టి సంవత్సరకాలం పూర్తైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల నుంచి విలువైన సమాచారాన్ని సేకరించాలనే ఆలోచన విధానంతో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని మొదలుపెట్టారని , దానిలో భాగంగా పందలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కూనం లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ తిరుగుతూ కరపత్రాలు పంచడం జరిగింది. ఈసందర్భంగా నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సారథ్యంలో నడుస్తున్నటువంటి ప్రభుత్వం పేదప్రజల పట్ల అవగాహనతో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని , గత 5 సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చిన్నా బిన్నమైన రాష్ట్ర అభివృద్ధిని గాడిలో పెడుతున్నారని అటువంటి పరిపాలన దక్షత కలిగిన నాయకుడు పాలనలో మనం ఉండటం మన అదృష్టంగా భావిస్తున్నామని మోషే గుర్తుచేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం , మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు , ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంచడంతో పాటు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు మహిళల ముఖాలలో ఆనందోత్సవాలు విరుజిల్లుతున్నాయని మోషే మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం లక్ష్మీనారాయణ రెడ్డి , గ్రామ పార్టీ నాయకులు కంజుల రామచంద్రారెడ్డి, కందుకూరు నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి వర్ల జోసఫ్ కిషోర్, గౌడపేరు నరసింహారావు, వర్ల యాకోబు, వర్ల ఇస్సాకు, కందుకూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


మొదటి పేజీ తరువాయి


# ధన్‌ఖడ్ రాజీనామా..

## కారణాలు అవేనా..?

చేకూరుస్తున్నాయి. నీతీశ్ ఉపరాష్ట్రపతి కావడంలో తప్పేంటని బిహార్ మంత్రి నీరజ్ కుమార్ సింగ్ వ్యాఖ్యానించారు. నీతీశ్ ఆ పదవిలో ఉంటే రాష్ట్రానికి ఎంతో మంచిదని, అందరూ అదే కోరుకుంటున్నారని మరో భాజపా ఎమ్మెల్యే హరిభూషణ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం అదే రాష్ట్రానికి చెందిన జేడీయూ నేత హరివంశ్ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్నారు. మరోవైపు నీతీశ్‌కు ఉపరాష్ట్రపతి కావాలని ఉందనే విషయంపై గతంలోనూ ఊహాగానాలు వచ్చాయి. ఇదే విషయంపై అనేక మంది ఆ పార్టీ నేతలు తమను సంప్రదించారని భాజపా మాజీ ఎంపీ, దివంగత నేత సుశీల్ కుమార్ 2022లో పేర్కొన్నారు.

అవమానంగా భావించారా..?

వర్షాకాల సమావేశాల తొలిరోజు జరిగిన పరిణామాలు కూడా ధన్‌ఖడ్ రాజీనామా వెనక కారణాలనే వాదన ఉంది. జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన కోరుతూ 68 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేసిన నోటీసు తనకు అందిందని, దాన్ని అంగీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించడం.. అధికార పార్టీకి మింగుడుపడని విషయంగా మారినట్లు సమాచారం. ఈ అంశానికి సంబంధించి లోక్‌సభలో ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెడుతున్న సమయంలోనే రాజ్యసభ ఛైర్మన్ దీన్ని అంగీకరించడం తొందరపాటు చర్యగా అధికార పార్టీ భావించిందనే వాదన ఉంది.

బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు హాజరుకాకపోవడం ధన్‌ఖడ్‌కు ఆగ్రహం తెప్పించిందని సమాచారం. దీంతో రాజ్యసభ ఛైర్మన్ సభను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారని తెలుస్తోంది. ఇలా సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జరిగిన పరిణామాలపైనా తాజాగా చర్చ నడుస్తోంది. ఈ అంశాలను కాంగ్రెస్ సహా విపక్షాలు ప్రస్తావిస్తున్నాయి.

## మన ఆయుధాల వైపు ప్రపంచం చూపు: మోదీ

ఆపరేషన్ సిందూర్ విజయోత్సవంగా పార్లమెంటు సమావేశాలను నిర్వహించుకోవాలన్నారు. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర విజయవంతం కావడం స్ఫూర్తిదాయకమన్నారు.

సజావుగా నడిచేలా సహకరించండి: స్పీకర్

సభ సజావుగా జరగడానికి, నిర్మాణాత్మక చర్చలకు సహకరించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరారు. పార్లమెంటును ప్రజాస్వామ్య పవిత్ర దేవాలయంగా అభివర్ణించారు. సభ పనితీరు చట్టసభ సభ్యుల మధ్య సహకారం, నిర్మాణాత్మక చర్చలపై ఆధారపడి ఉంటుందని నొక్కి చెప్పారు. ఈ మేరకు 'ఎక్స్'లో సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు.

రాజకీయ ఉద్రిక్తతలు సడలించుకోవాలి

రాజ్యసభలో ఛైర్మన్ ధన్‌ఖడ్ మాట్లాడుతూ– ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే రాజకీయ వైరం, ఉద్రిక్తతలు నిరంతరం ఉండటం తగదని చెప్పారు. బహిరంగంగా ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని పార్టీలను కోరారు. ఘర్షణకు అతీతమైన చర్చలు జరపాలని, దేశ పురోగతికి నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని పిలుపునిచ్చారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ సుహృద్భావంతో మెలగాలని, తగని భాషను వాడవద్దని కోరారు. మనలో మనం కొట్లాడుకుంటే అది శత్రువును బలపరుస్తుందని చెప్పారు.

## నీతీశ్‌ను సాగనంపేందుకు కుట్ర: ఆర్జేడీ

వంటి రాజకీయ అప్రాధాన్య పోస్టు ఇచ్చి నీతీశ్‌ను తప్పించాలని ఆ పార్టీ భావిస్తోంది.

మరోవైపు ఈ ఆరోపణలను ఆ రాష్ట్ర మంత్రి శ్రవణ్ కుమార్ తోసిపుచ్చారు. "నీతీశ్ కుమార్ బిహార్‌ను వీడే ప్రశ్నే లేదు. ఆయన ఇక్కడే ఉంటారు. ఆయన ఎన్‌డీఏ కూటమిని విజయబాటలో నడిపించి రాష్ట్ర ప్రజలకు సేవ అందిస్తారు. మరోసారి సీఎంగా పాలిస్తారు" అని తెలిపారు. నీతీశ్ సన్నిహిత వర్గంలో ఒకరిగా ఆయనకు పేరుంది. రానున్న ఎన్నికల్లో ఎన్‌డీఏ ముఖ్యమంత్రి అభ్యర్థుల్లో బలంగా ఆయన పేరు వినిపిస్తోంది. చాలా కాలం క్రితం దివంగత భాజపా నేత సుశీల్ కుమార్ మోదీ ఓ సందర్భంలో మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి పదవి కోసం నీతీశ్ తీవ్రంగా ప్రయత్నించారని పేర్కొన్నారు. నాడు భాజపాకు లోక్‌సభలో మెజార్టీ ఉండటంతో ఆయన మాట చెల్లలేదు.. దీంతో ఎన్‌డీఏను వీడారని ఆరోపించారు. 2022లో భాజపా–నీతీశ్ మధ్య విభేదాలు వచ్చాయి. నాడు తమ పార్టీని భాజపా ముక్కలు చేసేందుకు యత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కానీ, 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు తిరిగి ఎన్‌డీఏలోకి వచ్చారు.

## ధన్‌ఖడ్ రాజీనామాకు ఆమోదం.. ప్రధాని మోదీ స్పందన

రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. "వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ధన్యవాదాలు చెప్పారు.

2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

## ఏపీలో జిల్లాలు, మండలాల పేర్ల మార్పులపై మంత్రివర్గ ఉపసంఘం

నిర్ణయించాలని ఆదేశించింది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని దిశానిర్దేశం చేసింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ, సీసీఎల్ఏకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఉపరాష్ట్రపతి 'అనూహ్య రాజీనామా'పై కేంద్రం క్లారిటీ ఇవ్వాలి: ఆప్ డిమాండ్

ప్రయత్నం జరగలేదని సూచిస్తోంది. ఇంత ఉన్నతమైన రాజ్యాంగ పదవి నుంచి అకస్మాత్తుగా వైదొలగడం సమాధానం లేని ఎన్నో ప్రశ్నలు లేవనెత్తుతోంది" అని సంజయ్ సింగ్ అన్నారు. వైద్య పరమైన కారణాలను పేర్కొంటూ ధన్‌ఖడ్ తన ఉప రాష్ట్రపతి పదవికి సోమవారం రాత్రి రాజీనామా చేయడంపై అనేక ఊహాగానాలు చెలరేగుతున్న విషయం తెలిసిందే.

## విజయవాడ, గన్నవరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన మంత్రి నాదెండ్ల మనోహర్

పరిశీలించగా, కొంత మంది డీలర్ల వద్ద క్లోజింగ్, ఓపెనింగ్ స్టాక్‌లో గణనీయమైన వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో, విజయవాడ రైస్ గోడౌన్ నుంచి బియ్యం తీసుకుంటున్న నాలుగు డీలర్ల స్టాక్ వెరిఫికేషన్‌లో వ్యత్యాసం ఉన్నట్లు కనుగొన్నారు.

ఈ అక్రమాల నేపథ్యంలో, మంత్రి ఏలూరు రోడ్డులోని పోతినేని వారి వీధిలో ఉన్న ఒక చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ దుకాణం వద్ద డీలర్ లేకపోవడం, ఉండవలసిన స్టాక్ లేకపోవడం, దుకాణం బయట విధిగా ఏర్పాటు చేయవలసిన పోస్టర్ లేకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి చౌక ధరల దుకాణం వద్ద విధిగా స్టాక్, అధికారుల వివరాలు, అభిప్రాయం మరియు ఫిర్యాదులు చేయడానికి క్యూఆర్ కోడ్ స్కానర్‌తో కూడిన పోస్టర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి నెలా ఒకటో తారీఖు నుంచి 15వ తారీఖు వరకు ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తున్నామని మంత్రి తెలిపారు. సంస్కరణలలో భాగంగా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ప్రతి నెలా 5 రోజులు ముందుగా (25వ తేదీ నుంచి 30వ తేదీ లోపు) వారి ఇంటి వద్దకు వెళ్లి రేషన్ సరుకులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకుని, కూటమి ప్రభుత్వం కఠినమైన తనిఖీలతో నిబంధనలను పటిష్టంగా అమలు చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. పౌర సరఫరాల వ్యవస్థలో పూర్తి పారదర్శకత మరియు జవాబుదారీతనం తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## మునిసిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె తాత్కాలికంగా వాయిదా

### మున్సిపల్ శాఖ మంత్రి చర్చలలో ఇచ్చిన హామీలు కాకపోతే ఆగస్టు 5 తర్వాత మరో పోరాటం

### ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

### సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె మంగళవారం 10వ రోజుకు చేరింది. ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం నుండి ప్రకాశం భవనం దగ్గర. పోలీస్ సర్కిల్ దగ్గర మానవహారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్నిదేశించి సిఐటియు ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని పారిశుధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు, గత సమ్మె కాలపు జీవోలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల పోరాటం చేస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్రాన్ని స్వచ్ఛంగా చేసే మున్సిపల్ కార్మికులను సమస్యలను విస్మరించి ఇంజనీరింగ్ కార్మికులకు అరకొర ఏతనాలు పెంచడం జరిగింది. ఈ పెంచిన వేతనాలు వాళ్ళ కుటుంబాల పోషణకు సరిపోవు పారిశుధ్య కార్మికులకు సంబంధించి సంక్షేమ పథకాలు రాక రిటైర్మెంట్ బెనిఫిట్స్ 75000 ఇవ్వాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల పెంచాలని బాగాలేని చనిపోయిన కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని గత ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చింది కూటమి ప్రభుత్వం ఇచ్చిన తర్వాత మున్సిపల్ యూనియన్ నాయకత్వం మున్సిపల్ అధికారులు మున్సిపల్ శాఖ మంత్రి దగ్గరకు అనేకసార్లు ప్రదర్శన చేయడం జరిగింది పట్టీ పట్టనట్లు వివరించడం వల్లే కార్మికుల సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని ఈరోజు కేంద్రంలో ఉన్న రాష్ట్రం ఉన్న ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని పట్టించుకోకుండా బడా కార్పొరేట్ సంస్థలను బడా వ్యాపారులకు పనులు చేస్తున్నాయని. సాలి సాలని వేతనాలతో పనిచేసే శ్రమజీవులను. పస్తులు ఉంచుతున్నారని. కార్మికవర్గం కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు కుప్పకూలుతాయని, మున్సిపల్ కార్మికుల చేసే న్యాయమైన పోరాటాన్ని మున్సిపల్ శాఖ మంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే ఈసారి రాష్ట్రం కంపు కొడుతుందని ఆయన అన్నారు. సిఐటియు నగర కార్యదర్శి టీ మహేష్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో మున్సిపల్ కార్మికులకు అనేక సమస్యలు ఉన్నాయని అనేకసార్లు ఎమ్మెల్యేని కమిషన్ కలిసిన.. పట్టీ పట్టనట్లు ఎవరిస్తున్నారని, కోవిడ్ కార్మికులందరినీ ఖాళీ అయిన ప్లేస్‌లో ఆప్కాసులకు భర్తీ చేయాలని. ఈ లోపు ప్రకాశం జిల్లా కలెక్టర్ ఇచ్చిన జీవో ప్రకారం రోజువారి వేతనం 600 నెలకు రూ.18,000 వేతనం ఇవ్వాలని అలాగే స్థానికంగా ఉన్న ఈఎస్‌ఐ, గుర్తింపు కార్డులు, సేఫ్టీ మెటీరియల్స్ ఇవ్వాలని ఆయన అన్నారు మున్సిపల్ కార్మికుల శిబిరానికి ఒంగోలు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు వచ్చి కోవిడ్ కార్మికులకు రూ.15,000 వేతనం ఇస్తానని, ఖాళీ అయిన ఆప్కాస్ ప్లేస్‌లో కోవిడ్ కార్మికులను భర్తీ చేస్తానని, ఇతర స్థానిక సంస్థలు పరిష్కారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి నరసింహ, తేల విజయమ్మ, కే గోపి, ఏం బాబు, ఆర్ శ్రీనివాసరావు, కే వెంకటేశ్వర్లు, బుట్టి బాబు, ఎం లక్ష్మీకాంతం, కే మోహన్, రవణ, భారతి, బి సుబ్బారావు, డి శాంతి, అనిత, యూనియన్ రాష్ట్ర నాయకురాలు కే సామ్రాజ్యం, కొర్నిపాటి మోహన్‌రావు, ఎం బాబు, బి కోటేశ్వరరావు, వాటర్ వర్క్స్ కార్మికులు కే మోహన్, ప్రతాప్, కే వెంకట్రావు, శ్రీదేవి, దేవయ్య, రజిని, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కొన్ని ప్రాంతాల్లోనే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి

### కమిషనర్ కె వెంకటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని ఫ్లెక్సి సెంటర్లు, కమర్షియల్ షాపుల యజమానులకు, ఇతర వ్యాపారస్తులకు, రాజకీయ ప్రజా ప్రతి నిధులకు నగరపాలక సంస్థ పరిధిలోని జంక్షన్ల యందు, సెంటర్ డివైడర్ల యందు, విగ్రహాల కూడలి యందు, ముఖ్యమైన ప్రాంతాలలో ఫ్లెక్సీలు, ఆడ్వర్టైజ్మెంట్ బోర్డులు ఏర్పాటు చేయరాదని కమిషనర్ కె వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో మాట్లాడుతూ పైన తెలిపిన ప్రాంతాలు తప్ప నగరపాలక సంస్థ ప్రత్యేకంగా కేటాయించిన ప్రాంతాలలో మాత్రమే ముందస్తు అనుమతి తీసుకొని ఫ్లెక్సీలు, అడ్వర్టైజ్మెంట్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముందస్తు అనుమతి తీసుకోకపోతే నగరపాలక సంస్థ సిబ్బందిచే తొలగించటం జరుగుతుందన్నారు. అందుకు అయ్యే ఖర్చులు మీతో వసూలు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

- ఆకాశ రామన్న ఫోన్‌కే ఇంత స్పందనా
- ఫ్లెక్సీల్లో బాలినేని ఫోటోలు ఉండటమే కారణమా?
- హరిహర వీరమల్లు సినిమా ఫ్లెక్సీలు తొలగించిన మునిసిపల్ సిబ్బంది
- డిప్యూటీ సీఎం ఫ్లెక్సీలనే తొలగిస్తారా అంటూ జనసేన పార్టీలోని ఒక వర్గం మున్సిపల్ అధికారులపై ఫైర్
- ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలంటూ మున్సిపల్ కమిషనర్ సూచన
- ఫ్లెక్సీలను తిరిగి తీసుకువెళ్లిన జనసేన కార్పొరేటర్లు

# ఒంగోలులో ఫ్లెక్సీల రగడ




పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల రగడ ఇప్పుడు తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. ఫ్లెక్సీలపై బాలినేని శ్రీనివాసరెడ్డి ఫోటోలు ఉండటమే ఈ వివాదానికి కేంద్ర బిందువైంది. మునిసిపల్ సిబ్బంది చర్చి సెంటర్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడంపై జనసేన పార్టీలో ఆగ్రహావేశాలు చెలరేగాయి. ఈనెల 24న విడుదల కాబోతున్న హరిహర వీరమల్లు సినిమాను పురస్కరించుకొని, జనసేన నేతలు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అభిమానులు ఆయనతో పాటు కుమారుడు ప్రణీత్‌రెడ్డి చిత్రాలతో నగరంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే మునిసిపల్ అధికారులు ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్నాయంటూ మూడు ఫ్లెక్సీలను తొలగించి మున్సిపల్ కార్యాలయానికి తరలించారు.



**కమిషనర్ పై జనసేన నేతల ఆగ్రహం**

ఈ చర్యపై జనసేన కార్పొరేటర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలు కూడా తొలగిస్తారా?" అని ప్రశ్నిస్తూ మునిసిపల్ కమిషనర్ కే. వెంకటేశ్వరరావుపై కార్పొరేటర్ మలగా రమేష్ మండిపడ్డారు. "వాహనదారులకు ఇబ్బంది ఉంటే ముందే మాకు చెప్పాల్సింది. మేమే చొరవగా తీసేసేవాళ్లం. సమాచారం ఇవ్వకుండా ఇలా తొలగించడమేంటని" ప్రశ్నించారు. "పవన్ కళ్యాణ్ అధికారంలో ఉన్నారా లేక ప్రతిపక్షంలో ఉన్నారా అనిపిస్తోంది" అని కూడా ఎద్దేవా చేశారు.

**ఫ్లెక్సీల తిరిగి ఏర్పాటు-వివాదానికి తెర**

మున్సిపల్ కార్యాలయం నుండి తీసుకెళ్లిన ఫ్లెక్సీలను కార్పొరేటర్లు మలగా రమేష్, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు ఈదర సురేష్, నాగరాజులతో పాటు మరికొంత మంది మున్సిపల్ కార్యాలయం నుండి మోసుకొని వెళ్లి మళ్లీ చర్చి సెంటర్లో ఏర్పాటు చేశారు. అనంతరం మిగతా రెండు ఫ్లెక్సీలను కూడా మున్సిపల్ సిబ్బంది తిరిగి అక్కడే ఏర్పాటు చేయడం ద్వారా వివాదం కొంతమేర సద్దుమణిగింది.



**బాలినేని ఫోటోతోనే వివాదమా?**

ఈ ఫ్లెక్సీల తొలగింపుకు బాలినేని శ్రీనివాసరెడ్డి ఫోటో ప్రధాన కారణమని నగర వాసులు అనుమానిస్తున్నారు. వైసీపీ నుండి జనసేనలోకి వచ్చిన బాలినేని ఇటీవల ఒంగోలు రాజకీయాల్లో వివాదాస్పదంగా మారారు. జనసేనలోని ఓ వర్గం, టిడిపి నాయకులు ఆయనను తీవ్రంగా వ్యతిరేకిస్తుండగా, జనసేనలోకి వచ్చిన మరికొందరు కార్పొరేటర్లు మాత్రం ఆయనకు బాసటగా నిలుస్తున్నారు.

ఇటీవల ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు కూడా బాలినేనిపై అవినీతి ఆరోపణలతో తీవ్ర విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ రాజకీయ విభేదాల మధ్య ఫ్లెక్సీల వివాదం మరింత రచ్చకు దారి తీసింది.

**కమిషనర్ వివరణ :** ఈ ఘటనపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ కే వెంకటేశ్వరరావు, "వాహనదారులకు ఇబ్బందిగా లేకుండా రోడ్డు పక్కన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలి. ఎవరి ఫోటో ఉన్నదన్నది ముఖ్యం కాదు. ఫ్లెక్సీ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే మేము తప్పక చర్యలు తీసుకుంటాం. తిరిగి మున్సిపల్ సిబ్బందితో పునఃస్థాపన చేశాం" అని స్పష్టం చేశారు.



**నిరూపించుకుంటున్న రాజకీయ కుట్రల వాసన**

ఈ ఘటనతో ఒంగోలు రాజకీయాలు మరింత వేడెక్కినట్టు కనిపిస్తోంది. ఫ్లెక్సీ తొలగింపు విషయంలో పార్టీ అంతర్గత విభేదాలు, నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలు బయటపడ్డాయి. ఇది ఒక సాధారణ ఫ్లెక్సీ తొలగింపు కాదని, దాని వెనుక రాజకీయ కుట్రలు ఉన్నాయన్న అభిప్రాయాలు జనాల్లో బలపడుతున్నాయి. ఇది ప్రస్తుతం ఒంగోలు ప్రజల మధ్య చర్చనీయాంశంగా మారింది. పవన్ కళ్యాణ్ సినిమా వేడుకల మధ్య ప్రారంభమైన ఈ సంఘటన రాజకీయ వేడిని పెంచింది.

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 22)

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ పేరు తెలియని వారు జిల్లాలో లేరనే చెప్పవచ్చు. ఆయన కొద్ది నెలల క్రితం వైసీపీని వీడి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి ఆయనను ప్రతి ఒక్కరూ అవాకులు, చవాకులు పేలుతూనే ఉన్నారు. అయినా ఆయన మాత్రం జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మాటను సిరసా వహిస్తూ సంయమనం పాటిస్తున్నారు. జనసేనలో బాలినేనికి విలువ లేదంటూ ఇటు ఒంగోలు టీడీపీ నేతలు, జనసేనలోని ఓ వర్గం, వైసీపీ నేతలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలో జనసేనలో బాలినేని స్థాయి, విలువ ఏమిటో మొన్న మార్కాపురంలో జరిగిన జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనతో స్పష్టమైంది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వేదిక పై ఎంతో మంది కూటమి నేతలు ఉన్నా ఆయన మాత్రం బాలినేనికి జిల్లాలో జరుగుతున్న అవమానాలను గుర్తుంచుకుని మరీ ఆయనకు పార్టీలో జనసేన అధినేత గుండెల్లో ఉన్న స్థానాన్ని బాహాటంగా తెలియజేశారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధినేత కూడా ఓ జిల్లాకు వచ్చిన సమయంలో ఒకే వ్యక్తి గురించి మాట్లాడడం రాజకీయాల్లో చూడలేము. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం వాటినేవి పట్టించుకోకుండా తనను నమ్మి వచ్చిన మంచి మనిషికి ఎంత విలువిచ్చారో ఆ రోజు ఆయన మాటలే జిల్లాలో జనసేనలో బాలినేని స్థానాన్ని, ఆయన విలువను పెంచాయి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంత స్పష్టంగా బాలినేని గురించి వ్యాఖ్యానించిన ఒంగోలులో కమిషనర్ మాత్రం ఉపముఖ్యమంత్రి మాటలను పెద్దగా పట్టించుకోలేదు. డిప్యూటీ సీఎం చెబితే నేను వినాలా అని అనుకున్నారేమో తెలియదు కాని హరిహరవీరమల్లు సినిమా విడుదల సందర్భంగా ఒంగోలులో బాలినేని అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎవరో ఒక ఆకాశ రామన్న ఫోన్ చేశాడని తొలగించడాన్ని జనసేన నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఆకాశ రామన్న ఫోన్ చేస్తే కమిషనర్ ఏ సమస్య అయినా పరిష్కరిస్తాడా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. బాలినేని ఫ్లెక్సీ తొలగింపులో తనకేమి సంబంధం లేదని ఒంగోలు ప్రజాప్రతినిధి జనసేన నేతలకు స్పష్టం చేసినట్లు సమాచారం. అయితే కమిషనర్ కు ఫోన్ చేసిన వ్యక్తి ఎవరు, ఎవరు చెబితే చేశాడో అనే వివరాలు మాత్రం ఇంకా వెలుగులోకి రాలేదు. మొత్తాన్ని మంగళవారం రాత్రికి తిరిగి కమిషనర్ బాలినేని ఫ్లెక్సీలను తిరిగి ఏర్పాటు చేయడంతో ప్రస్తుతానికి ఆ వివాదానికి తెరపడినట్లేననిపిస్తుంది.




## ముటుకుల ఆరోగ్య కేంద్రానికి తాళం వేసిన వైద్య సిబ్బంది

### షిఫ్టుల వారీగా 24 గంటలు అందుబాటులో ఉండాల్సిన స్టాఫ్ నర్సు ఉన్నట్టా....లేనట్టా....!

### ప్రజలకి వైద్య సేవలు అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 22)

ప్రతిరోజూ ప్రభుత్వ ఆసుపత్రులో పనిచేయాలన్న నింబంధనలకు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వలన తూట్లు పడుతున్నాయి. సాధారణంగా పండుగలకు ఒకరో ఇద్దరో ఆరోగ్య కేంద్రాలలో ఉండి ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందిస్తారు. అలాంటిది ఒక సాధారణ రోజుల్లో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా (తరువాయి 4లో...)

## గ్రామాల్లో పారిశుధ్య పనుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 22)

గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ద వహించాలని, పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేసారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముండ్లమూరు మండలంలోని పూరిమెట్ల, కెల్లంపల్లి, పెద్ద ఉల్లగల్లు గ్రామాలను సందర్శించి పారిశుధ్య నిర్వహణ, పి4 విధానంలో నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే తీరును పరిశీలించి వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. తొలుత జిల్లా కలెక్టర్ పూరిమెట్ల గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు.



ప్రతిరోజు డిప్యుటీ ఎంపిడిఓ లు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ శాఖ (తరువాయి 4లో...)

## పొగాకు కొనుగోళ్ళు త్వరగా పూర్తి చేయాలి

### వీడియో సమావేశంలో కలెక్టర్లను ఆదేశించిన సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)



పొగాకు కొనుగోళ్ళు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వర్చువల్‌గా సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించి ఎరువులు, పొగాకు కొనుగోలు, డ్రోన్స్ వినియోగం, సీజనల్ కండిషన్స్, పంట నమోదు వివరాలు, రిజర్వాయర్‌లో నీటి నిల్వలు, వర్షపాతం, పురుగు మందుల వినియోగం మరియు సేంద్రీయ వ్యవసాయం తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. పొగాకు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పొగాకు కొనుగోలును పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత జిల్లా కలెక్టర్ల ను (తరువాయి 4లో...)

## వడ్డీతో కలిపి చెల్లిస్తాం

4

బాబు షూరిటీ, మోసం గ్యారంటీ

మండల కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

# గ్రామాల్లో పారిశుధ్య పనుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి











అధికారులను ఆదేశించారు. డోర్ టు డోర్ చెత్త సేకరణన నిర్వహణ సక్రంగా నిర్వహించాలని, సేకరించిన చెత్తను ప్రాసెస్ చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. వర్షా కాలం సీజన్ ప్రారంభమైనందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించడంతో పాటు ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందజేయాల్సిన బాధ్యత పంచాయతీ రాజ్ శాఖ అధికారులపై ఉందన్నారు. త్రాగునీటి పైపులైన్లు ఎక్కడ లీకేజీ జరగకుండా చూడాలని, అలాగేప్రభుత్వం నిర్దేశించిన రోజులలో ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేషన్‌తో పరిశుభ్రం చేయాలని, కుళాయిల ద్వారా నాణ్యమైన తాగునీరు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని పంచాయతీ సెక్రెటరీ, ఏఈలను, వైద్య ఆరోగ్య సిబ్బందిని సమన్వయం చేసుకొని వ్యాధులు ప్రబలకుండా ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రణాళిక బద్ధంగా ఓవర్ హెడ్ ట్యాంక్స్‌ను శుభ్రం చేయాలని, పంపుసెట్లు, బోర్‌వెల్స్ దగ్గర బహిరంగ మలమూత్ర విసర్జన జరగకుండా చర్యలు చేపట్టాలని, త్రాగునీటి పైపులల్లోకి మురుగునీరు కలవకుండా అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ ఎలా వుంది, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, సేవలు పనితీరు ఎలా వుంది అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజాస్పందనల సంతృప్తి స్థాయిని పెంపొందించే విధంగా పని చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. పి4 కార్యక్రమంలో భాగంగా గ్రామంలో జరిగిన నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే తీరును పరిశీలించి అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గుర్తించబడిన బంగారు కుటుంబాల సభ్యులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్ధిక అసమానతలు తొలగించి పేదరికంలేని సమాజాన్ని రూపొందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కెల్లంపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుచున్న పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. గ్రామంలో గుర్తించబడిన బంగారు కుటుంబాల సభ్యులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి భరోసా కల్పించారు. ఈ గ్రామంలో పి4 కార్యక్రమం కింద 10 కుటుంబాలను దత్తతు తీసుకున్న నిడమానూరు శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్ట్ తొట్టెలను, పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి రోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం ఏ విధంగా జరుగుచున్నది, ఎంతమంది సిబ్బంది వున్నారు, సేకరించిన చెత్తను ఏ విధంగా తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేస్తున్నారు, తదితర వివరాలను పంచాయతీ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెలకు ఎంత జీతం ఇస్తున్నారు. హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ ఉందా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్ద ఉల్లగల్లు గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని, వర్మీ కంపోస్ట్ తొట్టెలను, పనితీరును పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ శ్రీదేవి, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి అర్బన్ పిహెచ్‌సీ పరిధిలో డెంగీ మాసోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 22)

పొదిలి అర్బన్ పిహెచ్‌సీ డాక్టర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా ఓబులక్కపల్లి స్కూల్లో డెంగీ అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ముఖ్యంగా ఎస్‌యూ ఓ.కృష్ణయ్య మూడు విషయములు గుర్తించుకోవలసినదిగా సూచించారు. ఆ విషయంలో మొదటిది చెక్- నిల్వ నీటిని గుర్తించండి. రెండవది క్లీన్- వాటిని శుభ్రపరచండి. మూడవది కవర్- నీటి నిల్వలకు మూతలు పెట్టడం చేయాలి. ఈ కార్యక్రమంలో ఎస్‌యూఓ కృష్ణయ్య, స్కూల్ హెచ్‌ఎం, టీచర్లు, హెచ్ ఏ శ్రీనివాసరెడ్డి, ఏఎన్‌ఎం ఆదిలక్ష్మి, నాగభూషణమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

## గంజాయి రహిత పామూరుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### సిఐ భీమా నాయక్



(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 22)

పామూరు సర్కిల్ పరిధిలో గంజాయి రహిత పామూరుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సిఐ భీమా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పామూరు సర్కిల్లోని పలు అనుమానిత ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మీ మీ ప్రాంతాలలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలను విక్రయించిన, విక్రయిస్తున్న వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. అదే విధంగా గంజాయి అనే మహమ్మారికి బానిసలు అయ్యి మీ కుటుంబాలను వీధిన పడేలా చేయొద్దని హితవు పలికారు.

గ్రామపంచాయతీల అభివృద్ధి నిధులను

## దారి మళ్లించిన రాష్ట్ర ప్రభుత్వం

### గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

### చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బాధ్యత వహించాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 22)

గ్రామపంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించినదాని, గత డిసెంబర్ లో గ్రామ పంచాయ తీలకు విడుదల చేసిన.15 ఫైనాన్స్ నిధులు ఇప్పటికీ గ్రామ పంచాయతీ ఖాతాలకు జమ కాలేదనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా పొదిలిలో విలేకరులతో మాట్లాడారు. నిధులు లేక గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని, పారిశుద్ధ్య లోపించిందని, రాష్ట్రంలో గత ఆరు నెలలగా జీతాలు లేక పంచాయతీ సిబ్బంది. పారిశుద్ధ్య కార్మికులు. పస్తువులుం టున్నారాని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయమై నోరు విప్పాలనీ, 15 ఫైనాన్స్ నిధులు 1,121 కోట్ల రూపాయలు దారి మళ్లించడం సమంజసం కాదని పారిశుధ్యం పూర్తిగా పడ కేసిందన్నారు. అసలే వర్షాకాలం, గ్రామాలకు గ్రామాలే మంచాన పడుతున్నాయని, జులై నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేయవలసిన రూ.1000 కోట్లు కూడా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో వచ్చే పరిస్థితి కనపడటం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వ సంవత్సరకాల పాలనలో గ్రామీణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం 15వ ఫైనాన్స్ నిధులను గ్రామపంచాయతీ ఖాతాలకు జమ చేయాలని సైదా డిమాండ్ చేశారు.

## వడ్డీతో కలిపి చెల్లిస్తాం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 22)

తమ పార్టీ అధికారంలోకి రాగానే అక్రమ కేసులు పెట్టిన వారికి పెట్టించిన వారికి వడ్డీతో కలిపి చెల్లిస్తామని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని దర్శి రోడ్డులో గల శ్రీ మంజునాథ ఎసి ఫంక్షన్ హాలు నందు మండల స్థాయి వైసీపీ నాయకులు, కార్యకర్తలతో బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఎన్నికలకు ముందు అలివిగాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం, అనంతరం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల అభీష్టం మేరకు తాను పని చేస్తానన్నారు. తాను ఎవరికీ భయపడనని, తాను కేవలం జగన్మోహన్‌రెడ్డి కి మాటకు కట్టుబడి ఉంటానన్నారు. తాను పోగొట్టుకున్న చోటనే వెత్తుకునేందుకు మార్కాపురం నుంచే పోటీ చేస్తానని స్పష్టం చేశారు. అయితే తమ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశిస్తే గిద్దలూరు నుంచి పోటీ చేసేందుకైనా సిద్ధంగా ఉన్నానని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శులు కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటిసి వి సాయి రాజేశ్వరరావు, క్లాస్ ఒన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, మాజీ శివాలయం చైర్మన్ యక్కలి శేషగిరిరావు, మాజీ మండల కన్వీనర్ జి శ్రీనివాసులు, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఓబులక్కపల్లి సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవ్‌రెడ్డి, మైనార్టీ నాయకులు వర్షం ఫిరోజ్, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బాని, మండల నాయకులు కొత్తపులి బ్రహ్మారెడ్డి, పేరం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి, మాజీ వార్డు సభ్యులు ముల్ల బాష, కలశం అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముటుకుల ఆరోగ్య కేంద్రానికి తాళం వేసిన వైద్య సిబ్బంది

పీ హెచ్ సి లు మూతపడుతున్నాయి.దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలందక.. రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో హెల్త్ క్లినిక్లు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పి హెచ్ సి లలో ఇద్దరు వైద్యాధికారులు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఎంఎన్వో గానీ, ఎఫ్ఎన్వో, ఎంపీహెచ్వో ఇలా మొత్తంగా 14మంది వైద్య సిబ్బంది ఉండేలా ఏర్పాటు చేశారు.ఇద్దరిలో ఒక వైద్యుడు ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందిస్తారు.. మరో వైద్యుడు 104 వాహనం ద్వారా పీ హెచ్ సి పరిధిలోని వైఎస్సార్ హెల్త్ క్లినిక్కు వెళ్లి ఉదయం నుంచి ఓపీ చూడడం, మధ్యాహ్నం నుంచి ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్రచికిత్సలు చేసుకున్న వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికి పరిమితమైన రోగులు, పాఠశాలలు విద్యార్థులు, అంగన్వాడీ చిన్నారులకు వైద్య సేవలందిస్తారు. వైద్య సిబ్బంది ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం భోజన విరామ సమయం మినహాయించి సాయంత్రం 4గంటల వరకు విధుల్లో ఉండాలి. స్టాఫ్ నర్సులు 24 గంటలు సిఫ్టుల వారీగా అందుబాటులో ఉండాలి. కానీ



ముటుకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మాత్రం దీనికి మినహాయింపుగా ఉన్నారు.రోగులకు వైద్య సేవలు అందించేది దేవుడు ఎరుగు వారు మాత్రం ఎవరు చూడలేదులే అనుకున్నారో లేక ఎవరేమి చేస్తారులో అనుకున్నారో కానీ మంగళవారం మాత్రం ముటుకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సాయంత్రం సమయం లో తాళం వేసి దర్జాగా ఎవరి పనులకు వారు వెళ్లిపోయారు.ఆసుపత్రికి వచ్చిన రోగులు బయట గంటల సమయం వేచి ఉండి ఆరోగ్య కేంద్రం తాళం ఎంత మాత్రం తీయకపోవడంతో వెనుదిరిగి పోతున్నారు. ప్రైవేట్ హాస్పటల్ కి వెళ్ళి వేలకు వేలు డబ్బులు పెట్టలేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే అక్కడ వైద్య సిబ్బంది మాత్రం తాళాలు వేసుకుని తలుపులు తియలేదని రోగులు వాపోతున్నారు.

## పొగాకు కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి



ఆదేశించినారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఒంగోలులోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ రోజు వరకు జిల్లాలో 224 మంది రైతుల వద్ద నుంచి 657 మెట్రిక్ టన్నుల "నల్లబర్లీ పొగాకు"ను కొనుగోలు చేయటం జరిగిందని, దీని విలువ సుమారు రూ.5.5 కోట్లు వుంటుందని ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాకు సరిపడా ఎరువుల నిల్వాలు వున్నాయని తెలియచేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ డిఎం హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న అన్నదాత సుఖీభవ పథకానికి గ్రీవెన్స్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 22)

మండలంలోని తిప్పాయపాలెం, మూల్యవంతునిపాడు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని బుజ్జిబాయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయం అధికారిని మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకాని సంబంధిచి అర్హులై జాబితా నందు పేర్లు రానివారు ఈ నేల 23 తారీకు లోపు రైతు సేవ కేద్రంను సంప్రదిండి గ్రీవెన్స్ నమోదు చేసుకోగలరు అని తెలియజేసారు. అదేవిధంగా పంట సాగుచేసి ప్రతి రైతు పంటల భీమా పథకం కింద మీ పేరు ను నమోదు చేసుకో గలరు అని తెలియజేసారు. వరి 860, కంది 430, పత్తి, ఏడుమిరప 4500, మినుములు 205, ఎకరానికి ప్రీమియం చెల్లిచవలనని తెలియజేశారు. భూసారా పరీక్షఫలితల ఆధారంగా ఎరువులు ఉపయోగించుకోవాలని తెలియ జేశారు. ఉద్యానవన అధికారి రమేష్ మాట్లాడుతు ఉద్యానవన డిపార్ట్మెంట్ వారు అందించు రాయితీ వివరాలు గురించి తెలియ పరిచారు. సమావేశం అనంతరం వంగపంటను పరిశీలించి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. 100 శాతం సబ్సిడీ కింద ఇచ్చినటువంటి మినుములు, కందులు కొంతమంది రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిప్పాయపాలెం, మూల్యవంతునిపాడు విఏఏలు పాల్గొన్నారు.

# ఆర్టీసి ఆస్తులను ప్రైవేటు పరం చేయాలని చూస్తే ఉద్యమం తప్పదు

**విజయవాడ నగరం నడి బొడ్డున ఉన్న గవర్నరుపేట 2 డిపో,**
**పాత బస్టాండ్ స్థలాన్ని షాఫింగ్ మాల్‌కు ఇవ్వాలన్న ఆలోచనలను విరమించుకోవాలి**
**విద్యుత్ బస్సుల వినియోగం పేరుతో రెండు దశల్లో 19 డిపోలను**
**ప్రయివేటు ఆపరేటర్లకు అప్పజెప్పే ప్రయత్నాలు విరమించాలి**
**పెండింగ్ డిఏలు, డిఏ బకాయిలు చెల్లించాలి**
**పిఆర్‌సి కమీషన్‌ను నియమించాలి, ఐఆర్ ప్రకటించాలి**
**ఆర్టీసి ఇయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు**
**పలిశెట్టి దామోదరరావు, జి వి నరసయ్య**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

రాష్ట్రంలో ఉద్యోగులు కోరుకున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఏపియస్ ఆర్టీసి సంస్థను నవ్యాంధ్రప్రదేశ్ లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరింప జేస్తారని కొత్త బస్సులు కొనుగోలుకు ప్రభుత్వం ఆర్థికంగా సహకరిస్తుందని, అలాగే ప్రస్తుతం ఆర్టీసిలో వేల సంఖ్యలో ఉన్న ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తారని, గత ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులకు పెండింగ్ పెట్టిన బకాయిలు చెల్లిస్తారని, గత ప్రభుత్వం ఆర్టీసీని విలీనం చేసినా అనంత కాలంలో కొత్తగా ఉద్యోగులకు అనేక సమస్యలు పెట్టినదని, ఈ ప్రభుత్వం ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించి న్యాయం చేస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఏపిపిటిడి (ఆర్టీసి) ఉద్యోగులకు నిరాశ మిగిల్చే విధంగా ఈ ప్రభుత్వం అడుగులు వేయడం బాధాకరంగా ఉందని ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,రాష్ట్రప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య తెలిపారు. మంగళవారం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న హొటల్ కావేరి పంక్షన్ హాల్ లో జిల్లా నిర్మాణ మహాసభ జోనల్ అధ్యక్షులు వాకా రమేష్ అధ్యతన జరిగింది. ఈసమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గోన్న ఆర్టీసి ఇ.యు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం అమరావతి రాజదాని నగరాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ సంకల్పం మంచిదే కాని నగరాల, పట్టణాల నడిబొడ్డున ఉన్న ఏపియస్ ఆర్టీసీ విలువైన స్థలాలను గంప గుత్తగా కార్పొరేట్, ప్రైవేటు వ్యాపారవేత్తలకు ధారదత్తం చేయుటకు నిర్ణయాలు చేయడము అందులో బాగంగా విజయవాడ పట్టణంలో నడిబొడ్డున ఉన్న పాత బస్టాండులో గవర్నరుపేట-2 డిపోకి చెందిన సుమారు 3.70 ఎకరాల స్దలాన్ని లూలు షాఫింగ్ మాల్ కు కట్టబెట్టి అక్కడికి 10 కిలోమీటర్ల దూరంలోని గొల్లపూడి ప్రాంతంలో ఈ గవర్నర్ పేట 2 డిపోకి స్థలం కేటాయించేలా ఆర్టీసి యాజమాన్యంతో ప్రభుత్వం జరుపుతున్న చర్చలు విరమించుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా అందరిని కలుపుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామని పలిశెట్టి దామోదరరావు హెచ్చరించారు. 2017 లో కూడా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గన్నవరం ఎయిర్ పోర్టుకు దగ్గరలో ఉన్న వందల కోట్ల రూపాయలు విలువచేసే 29 ఎకరాల ఆర్టీసీ ట్రైనింగ్ కళాశాలను ప్రైవేటు ఐ.టి కంపెనీకి కట్టబెట్టారు. కూటమి ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రజారవాణా సంస్ద అయిన ఆర్టీసీని ప్రైవేటు పరం చేయకుండా, విలువైన ఆస్దులను ప్రవేటు వ్యాపారవేత్తలకు, ప్రైవేటు బస్సు ఆపరేటర్లకు అప్పగించకుండా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సొంతంగా కొత్త బస్సులు కొనుగోలు చేసి బస్సుల సంఖ్యను పెంచి ఆర్టీసీని బలోపేతం చేసి సంస్థను కాపాడుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిధి రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు వెంటనే పే-కమిషన్ వేసి ఐ ఆర్ ను ప్రకటించాలి,11 వ పిఆర్సీ కి సంబందించిన 24 నెలలు బకాయిలు, పెండింగ్ ఉన్న నాలుగు డి ఏ లను, గత ప్రభుత్వంలో పెండింగ్ ఉన్న డి ఏ అరియర్స్ వెంటనే చెల్లించాలని అలాగే రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్లి గ్రాడ్యూటీ,లీవ్ ఎన్ క్యాష్ మెంటు షెటిల్ మెంట్లు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ బస్సులను ఆర్టీసి కొనుగోలు చేయాలని,ఫ్రీబస్సు స్కీమ్ సక్సస్ అవ్వాలంటే వెంటనే 3000 వేలు బస్సులు కొనుగోలు చేయాలని,ఖాళీ ఉన్న పదివేల మంది సిబ్బందిని నియమించు కొనేందుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని ఇ.యు రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు కె.నాగేశ్వరరావు,ఉప ప్రధాన కార్యదర్శి జి.నారాయణరావు విజ్ఞప్తి చేసారు. సమావేశంలో నెల్లూరు జోనల్ కార్యదర్శి దాసరి బాబు, శ్యామోల్ మాట్లాడుచు గత 6 సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఉద్యోగుల పదోన్నతులను ప్రభుత్వం అనుమతులు ఇచ్చి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారుఏపిజేఏసి అమరావతి ఉమెన్ కమిటి చైర్ పర్సన్ యన్.జయలక్ష్మి, ఇయు రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.హెచ్ స్వరూపరాణి హాజరయ్యారు. జోనల్ కమిటి సభ్యులు గా బెజవాడ రవి, పి చక్రపాణి, యస్.వి.యస్. శాస్త్రి,సోమయాజుల, యల్.సి.హెచ్ వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా నాయకులు, జిల్లాలో గల ఐదు డిపోల నాయకులు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా ఇయు నూతనకమిటి ఎన్నిక**

ప్రకాశం జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు పిడుగు వెంకటేశ్వరరెడి (ఒంగోలు), జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు సి హెచ్ జనార్ధన్ (మార్కాపురం), జిల్లా కార్యదర్శి శ్రీరామ పోలయ్య (ఒంగోలు), ఛీఫ్ వైస్ ప్రెసిడెంట్ జి వి రత్నం (గిద్దలూరు), కోశాధికారిగా జి ఓబులయ్య (ఒంగోలు), చీఫ్ అడ్వజర్ గా యన్ తిరుమలేసు, ప్రచార కార్యదర్శిగా కె రామకృష్ణతో పాటు ఉపాధ్యక్షరాలుగా ఓ.వి రవణమ్మ, మరో 15 మంది జిల్లా కమిటీ సభ్యులను ఉపాధ్యక్షులుగా, జాయింట్ సెక్రటరీలుగా, ఆర్గనైజింగ్ కార్యదర్శులగా, సహాయ కార్యదర్శులుగా ఎంపిక అయ్యారు.

# 19వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశానుసారం క్లస్టర్ ఇంచార్జి దాయనేని ధర్మ సూచన మేరకు డివిజన్ అబ్జర్వర్ ఒంగోలు నగర అంగన్వాడీ ప్రధాన కార్యదర్శి ఈవీఎస్ లక్ష్మి పర్యవేక్షణలో ఒంగోలు నగరం 19వ డివిజన్ నందు సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం బూత్ నంబర్ 162 (100 శాతం పూర్తి చేయడం జరిగింది) నందు ఇంటింటికి తిరిగి ఏడాది ప్రభుత్వ పాలనపై ప్రజా స్పందన అడుగుతూ, వారి సమస్యలను నోట్ చేసుకుంటూ, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఒంగోలులో చేస్తున్న అభివృద్ధి పనులు వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇందుర్తి మారుతిరావు, బూత్ ఇంచార్జి మన్నెం రామారావు, చల్లా నాగమణి, ఇడపలపాటి సత్యనారాయణ, చందమామ స్కూల్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్విస్ ఎన్ ఎస్ ఆధ్వర్యంలో రక్తకణాల సేకరణ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, ధాత్రి స్వచ్ఛంధ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో రక్తకణాల నమూనాల సేకరణ క్యాంప్ నిర్వహించారు. రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగింది. కళాశాలలో రెండో ఏడాది, మూడో ఏడాదిలో చదువుతున్న విద్యార్థుల నుంచి రక్తకణాల నమూనాలను స్వీకరించారు. మొత్తం 1100 మంది వారి నమూనాలను స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఇచ్చారు. ధాత్రి బ్లడ్ స్టెమ్ సెల్ డోనర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుంచి నమూనాలను సేకరించి వారి గ్రూపులను భద్రపరుస్తుంది. క్యాన్సర్ పేషంట్లకు రక్తకణాలు అవసరమైనప్పుడు గ్రూప్ మ్యాచ్ అయినప్పుడు వారి నుంచి రక్త కృణాలు డొనేట్ చేపిస్తారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని ధాత్రి వారితో కలిసి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా నమూనాలను ఇచ్చిన విద్యార్థులను, ధాత్రి సభ్యులు లావణ్య, రాజ్ కిరణ్, జోత్స్న, వివేక్ డేన్జిల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి అభినందించారు. గతంలో ఇలా నమూనాలు సేకరించి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అవ్వడంతో క్విస్ కళాశాలకు చెందిన విద్యార్థి ఆరేళ్ల చిన్నారి ప్రాణం కూడా కాపాడినట్లు తెలియజేశారు. క్విస్ కళాశాల విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో ఎప్పుడూ ముందు ఉంటారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ధాత్రి స్వచ్ఛంధ సంస్థ వారు క్విస్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమకు ఎప్పుడూ యాజమాన్యం, ఎన్ఎస్ఎస్ యూనిట్ వారు సహకరిస్తారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై వి హనుమంతరావుకి ప్రశంసపత్రం, జ్ఞాపికను అందజేశారు.

# ఆంధ్రప్రదేశ్‌లో మోడల్ మత్స్యకార గ్రామాల అభివృద్ధి పై మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వున్నమోడల్ మత్స్యకార గ్రామాల అభివృద్ధి, మంజూరు చేసినవి, గత మూడు సంవత్సరాలలో కేటాయించిన, వాడిన నిధులు, తీర ప్రాంత మత్స్యకార గ్రామాల ప్రజలు వాతావరణ మార్పు దుర్బాలత్వాల తట్టుకొనే పరిష్కార చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ సమాధానమిస్తూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మోడల్ మత్స్యకార గ్రామాల మత్స్యకారుల ఆర్థిక, సామాజిక ప్రయోజనాల అభివృద్ధికి ఒక యూనిట్ రూ.750 లక్షల చొప్పున 2020-21 నుండి కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ వారు "ప్రధాన్ మనత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని" అమలుచేయుచున్నదని, దీని వలన మత్స్యకారులకు మౌలిక మరియు ఆధునిక సదుపాయాలు, విపత్తులు తట్టుకొనే ఇళ్ళు, తుఫాను - సునామి ఆశ్రయాలు, పట్టిన చేపల సౌకర్యాలు కల్పించబడునని తెలిపారు. ప్రధాన్ మనత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద దేశం, ఆంధ్రప్రదేశ్‌లో 100 గ్రామాలలోని మత్స్యకారల అభివృద్ధికి ఒక గ్రామ యూనిట్ కు రూ.750 లక్షల చొప్పున మంజూరు చేయబడిందని తెలిపారు. వాతావరణ మార్పు దుర్బాలత్వాల తట్టుకొనుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన శ్రీకాకుళం జిల్లాలో 3, కృష్ణా జిల్లాలో 2, బాపట్ల జిల్లాలో 2, నెల్లూరు జిల్లాలో 2, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ప్రకాశం, తిరుపతి జిల్లాలలో ఒకటి చప్పున మొత్తం 15 మత్స్యకార గ్రామాలను కేంద్రం ఆమోదించి రూ.30.00 కోట్లు మంజూరుచేసిందని తెలిపారు. ఈ పథకం క్రింద 2020-21 నుండి 2024-25 వరకు రాష్ట్రాలు పంపిన ప్రతిపాదనలను కేంద్ర ఆమోదించినదని కేంద్ర మంత్రి తెలిపారు.

# మానవ సేవే మాధవ సేవ
# జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)



మానవ సేవే మాధవ సేవగా గుర్తించి సహాయార్థులకు అండగా నిలిచేందుకు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛందంగా ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. పీ4 పథకంలో భాగంగా ప్రభుత్వం గుర్తించిన బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా నిలవాలని ఆయన సూచించారు. హెూల్ సేల్ డీలర్స్ అసోసియేషన్స్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్, ఎల్పిజి గ్యాస్ డీలర్స్ అసోసియేషన్స్, పెట్రోల్ బంక్ ఓనర్స్ అసోసియేషన్స్, హెూటల్స్ - రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్స్, సినిమా థియేటర్స్ ఓనర్స్ అసోసియేషన్స్, తూనికలు - కొలతల డీలర్స్ అసోసియేషన్స్ ప్రతినిధులతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆయన వేర్వేరుగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పీ4 పథకం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ వివరించారు. సమాజంలో ఆర్థికంగా పైస్థాయిలో ఉన్న 10 శాతం ప్రజలు, కిందిస్థాయిలో పేదరికంతో బాధపడుతున్న 20% కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి పేదరికాన్ని ఆయా కుటుంబాలు అధిగమించేలా చూడడమే ఈ పథకం ఉద్దేశమని తెలిపారు. ఈ దిశగా చేయూత అవసరమైన కుటుంబాలు మన జిల్లాలో 74 వేలకు పైగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిని ' బంగారు కుటుంబాలు'గా పేర్కొంటున్నట్లు చెప్పారు. ఆయా కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచే వారిని ' మార్గదర్శకులు ' అని పేర్కొంటున్నట్లు తెలిపారు. మార్గదర్శకులు ఆర్థిక సహాయమే చేయా లన్నది ఈ పథకం ఉద్దేశం కాదని, బంగారు కుటుంబాలు పేదరికాన్ని అధిగమించేలా వివిధ రకాలుగా ' మార్గదర్శకం ' చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా అవసరాలను, కుటుంబాలను సచివాలయ సిబ్బంది ద్వారా ఇప్పటికే గుర్తించామన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ సైట్‌లో ఈ వివరాలను పొందుపరిచినట్లు చెప్పారు. ఈ జాబితాను అందజేస్తామని, పరిశీలించి అవసరమైన, చేయగల సహాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ జాబితాలో లేని కుటుంబాలకు కూడా అవసరం అని గుర్తించి తమకు తెలియజేస్తే వాటిని కూడా ఇందులో చేర్చుతామని తెలిపారు. స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా ముందుకు రావాలని, శక్తి మేరకు ఎన్ని కుటుంబాలనైనా దత్తత తీసుకునే వెసులుబాటు ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. జ్ఞానాన్ని, ధనాన్ని పేదల కోసం ఖర్చు చేస్తే పుణ్యం వస్తుందని పెద్దలు చెప్తుంటారని, మానవ సేవే మాధవ సేవగా పలు మత గ్రంథాలు సైతం ప్రస్తావించాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం ఇదే స్ఫూర్తితో పీ - 4 పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచనలు, ఆశయ సాధనకు అనుగుణంగా సహాయం చేసే శక్తి ఉన్న వారందరూ తమ వంతు బాధ్యతగా, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేదరిక రహిత సమాజ ఆవిష్కరణలో భాగస్వాములు కావాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో డిఎస్ఓ పద్మశ్రీ, జిల్లా పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ వరలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 22)

మార్కాపురం నియోజకవర్గ అఖిలపక్ష పార్టీల సమావేశం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎలక్షన్స్ పోలింగ్ బూతుల రేష్నలైజేషన్ గురించి వివరిస్తు ఇకమీదట నుంచి ప్రతి పోలింగ్ బూత్ 1200 ఓటర్స్ కు మించకుండా ఏర్పాటు చేయడం జరుగుతుందని సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం, తర్లుపాడు , కొనకనమిట్ల , పొదిలి తాసిల్దారులు, పార్టీల ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి రాష్ట్ర పోలింగ్ బూత్ కార్యదర్శి పత్తి రవిచంద్ర, తెలుగుదేశం పార్టీ నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, బిజెపి పార్టీ నుండి ఆ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, జనసేన పార్టీ నుండి విజయ నర్సింహారావు, పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణ పై అవగహన సదస్సు






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 22)

మార్కాపురం పట్టణంలో మంగళవారం వాసవి విధ్యాని కేతన్ నందు, మాదక ద్రవ్యాల తీయంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యాక్రమంలో భాగంగా స్కూల్ చైర్మన్ కే రంగయ్య, ఏ డీ రంజిల్, విద్యా సంస్థ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం పట్టణ ఎస్ఐ సైదు బాబు, రాజమోహన్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మాదక ద్రవ్యాలను ఉద్దేశించి, పోలీస్ శాఖవారు మాట్లాడుతు మాధకద్రవ్యాలు వాడటం సరికాదాని, అందువల్ల ఆరోగ్యం క్షీణిస్తుందని, అలాగే. వాహనాల పై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెంట్ తప్పనిసరి, అని మరియు సెల్ ఫాన్ వాడడం వల్ల కళ్ళు అనారోగ్యం దెబ్బదింటుందీని సుశించడం జరిగింది. విద్యార్థులు సూచనలు పాటించి మంచి విద్యాభ్యాసం కొనసాగిస్తే భవిష్యత్తులో ఉన్న అవకాశాలు జరుగుతాయని సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ కే రంగయ్య మాట్లాడుతు అరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్య సూచికలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగయ్య, రంజిల్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేసారు. మంచి విషయాలు సచించడంలో పాఠశాల యాజమాన్యం పోలిక శాఖ వారికి అభినందనలు తెలియచేశారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ ఇంచార్జి దద్దాల





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 22)

తాడేపల్లి వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాల గురించి, ప్రస్తుతం పార్టీ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు విషయాలు సజ్జల రామకృష్ణ రెడ్డితో ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ చర్చించారు. అనంతరం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సజ్జల రామకృష్ణ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి పూలబొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, హనుమంతునిపాడు మండల పార్టీ నాయకులు దిరిశనం పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 22)

కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని కూటగుండ్ల గ్రామంలో, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. కూటగుండ్ల గ్రామంలో గత సంవత్సరం లో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి వారి సమస్యలు తెలుసుకొని ఈ యాప్‌లో ఫోటోలు అప్లోడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్యామల పుల్లారెడ్డి, బూత్ కన్వీనర్ దేవిరెడ్డి తిరుపతిరెడ్డి, వేసపోగు ప్రతాప్, దేవిరెడ్డి కొండారెడ్డి, దేవిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, దేవిరెడ్డి కోటిరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గాలం తిరుపతయ్య, కట్ట రాంబాబు, మండల తెలుగుదేశం నాయకులు కందుల వెంకట సుబ్బారెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, దేవి రెడ్డి రాజా రామిరెడ్డి, గాయం తిరుపాలురెడ్డి, సుమిత్ర, తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కూటగుండ్ల గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు, మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

# కరేడులో బలవంతపు భూసేకరణకు ప్రభుత్వం ముందుకు పోవద్దు

### రైతు సంఘంనేత ప్రభాకర్‌రెడ్డి హెచ్చరిక







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 22)

నేడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో, నాడు వైసీపీ ప్రభుత్వ హయాంలో రెండు ప్రభుత్వాలు కూడా కార్పొరేట్ కంపెనీల అవసరాల కోసం రైతుల వద్ద భూమిని బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తుందని, గతంలో చేవూరు, రావూరు వద్ద అట్లనే చేసింది, ఇప్పుడు కరేడులో 3 పంటలు పండే పచ్చని పంట పొలాలను బలవంతంగా తీసుకుంటుంది. దీనిని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. బలవంతపు భూసేకరణను మానుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం రావూరు, చేవూరులో, ఉలవపాడు మండలం కరేడులో ఏపీ రైతు సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు, సిపిఎం నాయకులు తో కలిసిన బృందం భూసేకరణ ప్రాంతాలలో రైతులతో కలిసి మాట్లాడారు, వారి అభిప్రాయాలను తెలుసుకున్నది. అనంతరం ఉలవపాడు లోని డాక్టర్ జి ప్రసాద్ రావు హాస్పిటల్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కరేడులో రావూరులో, చేవూరులో రైతులందరూ ఏకపక్షంగా మా పొలాలను మేము ఇవ్వం, ఆక్కడ ఊరు మొత్తం ఏకంగా ఒక్క మనిషి కూడా తేడా లేకుండా మా పొలాల ను మేము ఇవ్వం అని చెప్తున్నారు. మాగ్రామం నుండి మేము తరలిపోవడానికి మేం సిద్ధంగా లేము. ప్రభుత్వం తక్షణమే భూ సేకరణ రద్దు చేయాలని కోరుతున్నారు. ప్రజలంతా ఈ ప్రభుత్వం చేస్తున్న బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధంగా ఉన్నారు. న్యాయపరంగా హైకోర్టును ఆశ్రయించారు. రావూరు రైతులకు ప్రభుత్వం స్టేటస్ కొ ఇచ్చిందన్నారు న్యాయ పోరాటంతో పాటు, ప్రజా పోరాటానికి కూడా రైతులు సిద్ధంగా ఉన్నారు. ప్రజలను భూమి నుండి వెళ్ళగొట్టడానికి మీ రాజకీయ ప్రయోజనాల కోసమా అని ప్రశ్నించారు. 19 రకాల పంటలు పండే భూములు, వేలమంది ప్రజలకు జీవనోపాధిగా ఉన్న గ్రామాన్ని ఖాళీ చేయించాలనే ప్రయత్నాన్ని మీరు మానుకోండి. వ్యవసాయ భూములు కానివి మరో ప్రాంతంలో ఏమైనా ఉంటే అలాంటి భూమిని ఎంచుకోండి. తీసుకోండి. ఇండోసోల్ గాని,బిపిసిఎల్ కి ఇచ్చుకోండి. మాకు అభ్యంతరం లేదు. కానీ వ్యవసాయ భూములను తీసుకోవద్దు. వ్యవసాయాన్ని ధ్వంసం చేయొద్దు, రైతు, రైతు కూలి కుటుంబాలను బలి తీసుకోవద్దు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం హెచ్చరిక చేస్తుంది. కరేడు ప్రజలు చేస్తున్న పోరాటంలో అపూర్వమైన ఐక్యత ఉంది. ఐక్యతను చెడగొట్టొద్దు. ఏదైనా మీరు చేయగలిగితే సహాయం చేయండి. రైతులు, కూలీలు, ఇతర ప్రజలు భూమి కోసం, భవిష్యత్తు కోసం, ఉపాధి కోసం చేస్తున్న పోరాటానికి సాగిస్తున్న ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నుండి సంపూర్ణంగా బలపరుస్తున్నాం. అదే సందర్భంలో ప్రభుత్వానికి కరేడులో బలవంతపు భూ సేకరణ ముందుకు పోవద్దని హెచ్చరిస్తున్నాం అని ప్రభాకర్ రెడ్డి కోరారు. సిపిఎంనెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ కరేడులో ప్రభుత్వ చేస్తున్న బలవంతపు భూసేకరణను ఆపాలని జరిగే ఉద్యమానికి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లభిస్తుంది. ఇతర రాష్ట్రాల్లో కూడా ఒక చర్చ జరుగుతుంది. మేం కూడా గ్రామంలో అన్ని ప్రాంతాలు పట్టపు పల్లె పాలాలను పరిశీలించాము. గిరిజన కాలనీలలో పర్యటించాం. ఆకుకూరలు, కూరగాయలు, పంటలు ఇక్కడ పండించి కందుకూరు,ఇతర మార్కెట్ లకు తరలించే పరిస్థితి ఉంది. పచ్చని ఇలాంటి పంటలు పండే భూములను మేము ఇవ్వం, మా గ్రామాలను ఖాళీ చేయమన్నారు. సేవ్ కరేడు పేరుతో ఉద్యమం జరుగుతుంది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, పబ్లిక్ హియరింగ్ జరపకుండా ప్రభుత్వం భూ సేకరణ చేయటానికి ముందుకెళ్లింది. ఇది సరికాదని ఆచరణలో హైవే దిగ్బంధనంతో ప్రభుత్వానికి అర్థమైంది. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి జీవో నెంబర్ 43 రద్దు చేయాలని కోరుతున్నాం. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కులాలకు రాజకీయ పక్షాలకు అతీతంగా ప్రజలు ముక్తకంఠంతో మేము మా భూములు ఇవ్వం, మా ఇండ్లను ఖాళీ చెయ్యం, మా ప్రాంతం చాలా హాయిగా ఉంటుంది , మేము వేరే ప్రాంతానికి వెళ్ళము అని చెప్తున్నారు. గ్రామ సభ పెట్టారు. ఈ సభకు 3వేల మంది హాజరయ్యారు. ఒక్కరు కూడా మేము భూమి ఇస్తామని చెప్పిన వాళ్ళు లేరు. అందరూ ఇవ్వమని చెప్పారు. 2013 భూ సేకరణ చట్టంలో ఉన్నది ఏమిటి. గ్రామసభలో 80శాతం మంది ప్రజల గనక ఆమోదం లేకపోతే ఆ ప్రాంతం నుండి తరలి వెళ్ళాలని చట్టంలో ఉంది. కానీ ఆ చట్టాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సవరణ చేసి ప్రజలను కబళించాలి, కార్పొరేట్లకు కట్ట పెట్టాలని ఆలోచనలో ఉన్నాయి. ప్రజల అభిప్రాయాలను గౌరవించే స్థితిలో లేవు.

## 4వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో అద్భుత ఫలితాలు

### సాధించిన శ్రీ గాయత్రి ఆణిముత్యాలు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 22)

ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నాలుగవ సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించిన శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. బిసిఏ (సిఎస్‌సి) విభాగం నందు గుర్రపుసాల దీపిక 95%తో కాలేజీ ఫస్ట్, బి కాం (కంప్యూటర్) గుత్తికొండ లక్ష్మీనరసింహ 89%తో కాలేజీ ఫస్ట్, బి.ఎస్‌సి (గణితం) విభాగం నందు నేలపాటి అఖిల 88%తో కాలేజీ ఫస్ట్, బి.ఎస్‌సి (బోటని) విభాగం నందు షేక్ మొహసిన్ 91%తో కాలేజీ ఫస్ట్, బి.కాం (జనరల్) విభాగం నందు పాలంకి అఖిల 78% కాలేజీ ఫస్ట్, బి.ఏ విభాగం నందు చవలం రాజేష్ 81%తో కాలేజీ ఫస్ట్ సాధించారన్నారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు, విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్, శ్రీ గాయత్రి విద్యా పరిషత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వి ఉషా చంద్రిక మేడం, శ్రీ గాయత్రి డీన్ పి వెంకటేశ్వర్లు, శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి గీతా శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా ఆర్ఎంపి లుంజల శేఖర్ పుట్టినరోజు వేడుక

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, జులై 22)

స్నేహశీలి, గుణశీలి, మానవతావాది ఆర్ఎంపి లుంజల శేఖర్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం మాజీ డిఆర్‌డియుసిసి మెంబర్ ఎంఎన్ రెడ్డి ఆధ్వర్యంలో సిరి చందన ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు మిత్రులు, సన్నిహితుల మధ్య ఘనంగా జరిగాయి. మిత్రులు లుంజల శేఖర్ చేత కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎంపి వైద్యుడిగా ఆపదలో ఉండే వారికి ఆపద్బాంధవుడిగా సహాయం చేస్తూ గొప్ప మనసున్న వ్యక్తి లుంజల శేఖర్ అని కొనియాడారు. మంచికి మారు పేరు గా నిలిచిన ప్రాణ మిత్రుడు లుంజల శేఖర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లి, మరెన్నో పుట్టినరోజు వేడుకలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం లుంజల శేఖర్ మాట్లాడుతూ తనకు ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, ఫేస్ బుక్‌ల ద్వారా నిండు మనస్సుతో ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క మిత్రుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో ఎమ్ఎన్ రెడ్డి, సుబ్బారావు, అన్వర్ హుస్సేన్, దుర్గ, బాలకృష్ణ, టావు, ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించవద్దు

### మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 22)

పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం పురపాలకసంఘం కార్యాలయంలో దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ నిత్యావసరాల నిమిత్తం ప్లాస్టిక్ నకు ప్రత్యామ్నాయంగా వివిధ రకాల సంచులు, ప్రకృతి వనరులు వినియోగం గురించి అవగాహన కల్పించారు. మునిసిపల్ కమీషనర్ పిల్లి కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయ విక్రయాలు, రవాణా, నిల్వ తదితర అన్ని అంశాలపై కఠిన చర్యలను అమలు చేయనున్నట్లు తెలిపారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరుగుతున్న హాని గురించి ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా జౌళి, నార గుడ్డ సంచులను ప్రతిరోజు కూరగాయలు ఇతర సరుకుల కోసం వాడుకుంటూ పర్యావరణహితానికై తోడ్పడాలని సూచించారు. ప్రత్యేక బృందాల ద్వారా దుకాణాలు, గోదాములు ఆకస్మిక దాడులను నిర్వహించి భారీ జరిమానాలు విధించి చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. పి4 నీడ్ అసెస్మెంట్ సర్వే గురించి అవగాహన కల్పించి పి4 మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని తెలియజేశారు కనిగిరి పురపాలకసంఘం పరిధిలో ఎక్కువ మంది మార్గదర్శకులు ఉండాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి నెల మూడో శనివారం చేపడుతున్న "స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై "స్వచ్ఛ కనిగిరి " సాకారానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ సమావేశంలో దుకాణ యజమానులు తదితరులు టి.గోవిందరావు, పవన్ కుమార్, రమేష్ బాబు, బి.సత్యం, సురేష్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

విద్యార్థులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ లపై విస్తృత ప్రకాశం జిల్లా పోలీసులు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది మంగళవారం పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గుడ్ టచ్ , బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, డయల్ 100, 112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు మరియు మహిళలపై జరిగే నేరాలపై, చట్టాలపై, సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాల గురించి వివరించారు. సైబర్ నేరాల విషయంలో ఫేక్ ఎస్ఎంఎస్‌లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, వాట్సప్ ఫేక్ లింకులు, ఫేక్ లోన్ యాప్స్, కేవైసీ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు వంటి వాటి గురించి వివరించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలన్నారు. కళాశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. క్రమశిక్షణతో చదివితే మాత్రమే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని, మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. రోడ్డు భద్రత విషయాల్లో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని చెప్పారు. తల్లిదండ్రులు మరియు బంధువులు ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వెళ్లాలని చెప్పాలన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్టు కూడా తెలియజేశారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100, 112 కి కాల్ చేయడం ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు.

# పార్టీలను పక్కన పెట్టి సమిష్టిగా అందరూ కృషి చేస్తే వరికపూడిశెల సాధించుకోవచ్చు

## పల్నాడు జిల్లా కార్యదర్శి పులిమెల రూబెన్




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 22)

పార్టీలను పక్కన పెట్టి సమిష్టిగా అందరూ కృషి చేస్తే వరికపూడిశెల సాధించుకోవచ్చని అమాద్మీ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి పులిమెల రూబెన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పల్నాటి ప్రాంతంలో తాము నమ్ముతున్న పార్టీలను ఎంతో గౌరవిస్తారని ఆ గౌరవంతో ప్రజలు ప్రశ్నించలేకపోతున్నారనిపిస్తుందన్నారు. వరికపూడిశెల పల్నాటి ప్రజల జీవన్మరణ సమస్య అని దానికోసం పార్టీలను ప్రక్కన పెట్టి ప్రజలందరూ సమిష్టిగా కదిలితేనే ఫలితం దక్కుతుంది తప్ప తలా ఒక ఆలోచన చేస్తే ఫలితం ఇలాగే ఉంటుంది. పల్నాటి ప్రజలకు నీరివ్వాల్సిన అవసరాన్ని నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలోనే 60 సంవత్సరాల క్రితం నాడు ఏర్పాటు చేసిన కోస్లా కమిటీ తన నివేదికలో గుర్తించిందన్నారు. ఇంత కాలమైనా పట్టించుకోని ప్రభుత్వాలకు నిధులు కేటాయించటాలు ప్రజల కంటితుడుపు చర్యేనని అన్నారు. అసలు వరికపూడి శెల ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టెందుకు ఫారెస్ట్ అనుమతులు గత సంవత్సరంలోనే వచ్చాయి అన్నారు. మరి ఆరు సంవత్సరాల క్రితమే నిధులు ఏ ప్రాతిపదికన మంజూరు అయ్యాయని ప్రశ్నించారు. కృష్ణా డెల్టా క్రింద మంజూరైన బడ్జెట్ లో వరికపూడిశెల ప్రతిపాదన ఏమైనా వుందా? అదేది లేకుండా ఆ డబ్బులు వరికపూడిశెలకు ఎలా ఖర్చు పెడతారని అన్నారు. వరికపూడి శెల ప్రాజెక్ట్ కి,కృష్ణ డెల్టాకి ఏమిటి సంబంధం ఇలా ప్రజ లను ఎందుకు గందరగోళంలో నెడుతున్నారు? అంటే లేనిదాన్ని ఉన్నట్టుగా ప్రజల మనసులో జొప్పించడం మంచిది కాదన్నారు.అదే నిజమైతే 80,900 కోట్ల రూపాయలు గోదావరి- బనకచర్లకు కేటాయించడానికి సిద్దపడ్డ ప్రభుత్వానికి ఫారెస్ట్ వాళ్లకు చెల్లించే 14 కోట్లు చెల్లించడం పెద్ద కష్టమా? వెల్దుర్తి మండలం గంగలకుంట వద్ద నిర్మించిన ఎత్తిపోతల పథకం ఆటకెక్కి ఎన్నో ఏండ్లు అయ్యింది. పునఃప్రారంభానికి నోచుకోక అక్కడ పెట్టిన ఖర్చంతా వృధా అయి పథకం నిర్వీర్యమైపోయింది.అది తిరిగి ప్రారంభిస్తే వెల్దుర్తి మండలంలో చాలావరకు నీటిఅవసరం తీరినట్లవుతుంది. మిగిలింది బొల్లాపల్లి మండలం. అందులో వరికపూడి శెల ప్రాజెక్ట్ కావాలనుకుంటున్న ఊర్లన్ని గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్‌లో భాగంగా ఏర్పడే బొల్లాపల్లి రిజర్వాయర్‌లో మునిగిపోయేవే. ఇంకెక్కడి వరికపూడి శెల... దాని సంగతి నాయకులు ఇప్పుడు చెప్పలేకపోతున్నారంటే అందులోగల చిదంబర రహస్యం వారికే తెలియాలన్నారు.

ఒకవేళ చెప్పినా అది గత 35 ఏండ్లగా చెపుతూనే వున్నారనుకోవడానికే ఎక్కువ ఛాన్స్ ఉంటుంది. అయినా బనకచర్ల సంగతి భగవంతుడెరుగు పల్నాటి ప్రజల చిరకాలకల కలగానే మిగలబోతుందన్న బాధ మాత్రం వరికపూడిశెల సాధన సారధుల గొంతు నులిమినట్లుగా వుంది. కావాలన్నదాన్ని కట్టరు.ఎవరు కావాలానకపోయిన వారనుకున్న దాన్ని కడతామంటారు. అందుకే ప్రజలు అలోచించి తమకు న్యాయం చేయగల సామర్థ్యం వున్నవారినే ఎన్నుకోవాలని మరి మరి గుర్తు చేస్తూ వరికపూడి నిర్మాణం చేపట్టి వెల్దుర్తి, మాచర్ల, దుర్గి, బొల్లాపల్లి, పుల్లలచెరువు మొదలగు మండలాల ప్రజలకు సాగు, త్రాగు నీరిచ్చి ఆదుకోవాలని, కూటమి ప్రభుత్వం యొక్క మేనిఫెస్టో లో వరికపూడి శెల ను కూడా చేర్చాలని పల్నాటి ప్రజల పక్షాన ముఖ్యమైన డిమాండ్ గా ప్రభుత్వానికి తెలియజేస్తున్నానని అమాద్మీ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి పులిమెల రూబెన్ అన్నారు.

# సైబర్ నేరాలు, రహదారి, మహిళల భద్రతపై అవగాహన



## గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించిన పోలీసులు

## ఈజీ మనీకి అలవాటుపడి జీవితాలు పాడుచేసుకోవద్దు సీఐ

(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 22)

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సైబర్, రహదారి, మహిళల భద్రత, మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ యువత చిన్న వయస్సులోనే మాదక ద్రవ్యాలకు అలవాటుపడి, జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఎవరైనా ఒకసారి డ్రగ్స్ తీసుకోవడానికి అలవాటు పడితే వారికి తెలయకుండానే, త్వరితగతినే వాటికి బానిసలుగా మారే ప్రమాదముందన్నారు. కావున, విద్యార్థులు మత్తు కలిగించే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు, యువత చెడు మార్గాల్లో నడుస్తున్నారని గుర్తించి, వారిని సన్మార్గంలో నడిపించేందుకు 'సంకల్పం' కార్యక్రమంతో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అంతేకాకుండా, గంజాయి అక్రమ రవాణను నియంత్రించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, పెద్ద ఎత్తున గంజాయిని సీజ్ చేయడంతోపాటు, అందుకు కారకులైన నిందితులను అరెస్టు చేసామన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువత డ్రగ్స్ ను కొనుగోలు చేసేందుకు అవసరమైన డబ్బులు లేక, దొంగతనాలకు పాల్పడుతూ, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు తెలిపారు.సైబరు నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు సరైన అవగాహన లేకపోవడం వలన సోషల్ మీడియాలో ప్రచారమయ్యే విషయాలు నిజమని భావించి, డబ్బులను పోగొట్టుకుంటున్నారని గుర్తు తెలియని వ్యక్తులు చేసే కాల్స్ కు స్పందించవద్దని, వారు పంపే లింకులపై క్లిక్ చేయవద్దని, ఇతరులతో ఒటిపి నంబర్లును షేర్ చేయవద్దన్నారు. ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టు పేరుతో నేరగాళ్ళు మోసాలకుపాల్పడుతున్నారన్నారని. మీ పేరుతో కొరియర్ వచ్చిందని, ఆ ప్యాకెట్లో నిషేధిత డ్రగ్స్ దొరికాయని, విచారణకు హాజరుకావాలని, డిజిటల్ అరెస్టు చేసామని బెదిరింపులకు పాల్పడుతూ, డబ్బులనుదోచుకుంటున్నారన్నారని రహదారి భద్రత పట్ల కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మైనరు డ్రైవింగుకు పాల్పడవద్దని, లైసెన్సులేకుండా వాహనాలు నడపవద్దన్నారు. చాలామంది యువత రహదారి ప్రమాదాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కావున, వాహనాలను నడిపేటప్పుడు నాణ్యత కలిగిన హెల్మెట్స్ ను ధరించాలని, రహదారి భద్రత నియమాలు పాటించాలన్నారు. మహిళల భద్రతకు పోలీసుశాఖ చాలా చర్యలు చేపడుతుందని, ఇందుకుగాను ప్రత్యేకంగా శక్తి యాప్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చిందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ మొబైల్స్ తప్పనిసరిగా శక్తి యాప్ను డౌన్లోడు చేసుకోవాలన్నారు. ఎవరికైనా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడినపుడు మొబైల్ ఫోనులోని శక్తి యాప్ ఎస్.ఓ.ఎస్. బటన్ క్లిక్ చేస్తే, దగ్గరలో ఉన్న పోలీసు సిబ్బంది క్షణాల్లో మీ వద్దకు చేరుకొని రక్షణ కల్పిస్తారని తెలిపారు. చాలామంది విద్యార్థులు 18సం.లు నిండకుండానే లైంగిక నేరాల్లో చిక్కుకోవడం వలన వారిపై పోక్సో కేసులు నమోదవుతున్నాయన్నారు. ఈ కేసుల్లో నిందితులుగా అరెస్టు అయితే విద్యార్థి జీవితం నాశనం కావడంతోపాటు, వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులు పంటల భీమాకి ప్రీమియం చెల్లించాలి

## ఏఓ వెంకటేష్

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జులై 22)




మండలంలోని చిమట, రామయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడు తూ రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని స్వచ్ఛందంగా సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ లేదా మీకు దగ్గరలోని మీసేవ కేంద్రాల వద్ద పంటల భీమా చేయించుకోవాలని తెలిపారు. పంటల బీమా ఎకరానికి రైతు ప్రీమియం కంది పంటకి 430, వరి పంటకి 860, సజ్జ పంటకి 156, మినుముకి 205, మిరపకి 4500, నువ్వులకి 180 రూపాయలు రైతులు చెల్లించాలని తెలిపారు. వరి పంటకి ప్రీమియం చెల్లిపు ఆగస్టు 15 వరకు ఉందని, మిగతా పంటలకు జూలై 31 వరకు ఉందని రైతులకు తెలిపారు. అదేవిధంగా మర్రిపూడి మండలానికి ఎఫ్ యన్ ఎస్,పథకంలో భాగంగా 3639 మినికిట్స్ సంచులు రావడం జరిగిందని, అన్నీ గ్రామాల రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీను, కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఆవుల కోటిరెడ్డి, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరి యూనివర్సిటీ డిగ్రీ నాల్గో సెమిస్టరు ఫలితాలలో శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 22)




సోమవారం ప్రకటించిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ 4వ సెమిస్టర్ ఫలితాలలో కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. బీసీఏలో చింతపల్లి నీరజ (89%), పి అనిత (88%), కె అఖిల్ (87%), బీకాం కంప్యూటర్ లో జడ శ్రావణి (83%), మేరీ (81%), నిఖిత (81%), బీఎస్సీ కంప్యూటర్‌లో శ్రీయుత (92%), నరేష్ (90%), మైత్రి (85%) సాధించారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను బీఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు, కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, డి శ్రీనివాసులు, తదితర ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రాథమిక పాఠశాలలో జస్వంత్ పుట్టినరోజు వేడుకలు




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 22)

మండలంలోని పెద్ద వెంకన్నపాలెం గ్రామంలో మంగళవారం తుమాటి మధుబాబు శ్రీలక్ష్మి కుమారుడు జస్వంత్ పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ మాట్లాడుతూ జస్వంత్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించడం ఎంతో అభినందనీయమని జస్వంత్ తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం తనిఖీ







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూలై 22)

నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య, ఏఎంఓ సుధీర్ బాబు మంగళవారం ఉలవపాడు మండల విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ తర్వాత కెజిబివి కరేడు స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో సంభాషించారు. వారి భోజన సదుపాయాలు, ఆహార నాణ్యత పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. అలాగే విద్యా శక్తి కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు.

## కుక్కల దాడికి గాయపడిన ఉపాధ్యాయుడు

**వాహనాలను వెంటపడుతూ ప్రమాదాలకు గురిచేస్తున్నా పట్టించుకోని అధికారులు**

**కుక్కల బెడద నుండి కాపాడండి వేడుకుంటున్న ప్రజలు**



(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 22)

మండలంలోని కందులపురం కాలనీ సమీపంలో గత సంవత్సరం నుండి కుక్క లు బైకు వెంటపడి దాడికి ఎంతోమంది గాయపడి ఆసుపత్రుల



పాలవుతున్నారు. పంచాయతీ వాళ్ళకి ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన నిమ్మకు నిరీత్తి నట్టు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు బైక్ పై వెలుతున్న చాట్ల బాబు(టీచర్) ను నాలుగు కుక్కలు బైకువెంటపడి బైకును కిందపడేలా చేసి గాయపరచాయి. ఇలా అనేకసార్లు జరిగినా పట్టించుకొనే వాళ్ళేలేరు. కందులాపురం రహదారి నుండి వెళ్లాలంటేనే భయపడుతున్న పాదచారులు వాహనదారులు. రహదారి మొత్తం కుక్కలతో పందులతో నానా అవస్థలు పడుతున్న ప్రజలు. ఇప్పటికి అయినా పంచాయితీ వారు పందులు కుక్కల నుండి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా చేయగలరా లేదా అని ప్రజలు మండిపడుతున్నారు.

## ఆలీ మసీద్ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య చర్యలను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూలై 22)

కనిగిరి పట్టణంలోని 8వ వార్డు ఆలీ మసీదు పరిసర ప్రాంతాల్లో చిల్ల చెట్లు, పిచ్చి మొక్కలు, వ్యర్థాలతో నిండిపోయి ఉండడంతో స్థానికులు సమస్యను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మున్సిపల్ చైర్మన్ సిబ్బందితో కలిసి అలీ మసీద్ పరిసర ప్రాంతాల్లో పెరిగిపోయిన చిల్లచట్లను, పిచ్చి మొక్కలను యంత్రాలతో తొలగింప చేశారు. వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మన ఇళ్లను ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో, పరిసరాలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పారిశుధ్య సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్థానికులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

**రోడ్డు ప్రమాదాల నివారణ, సిసి కెమెరాలు ఆవశ్యకత పై అవగాహన కల్పిస్తున్న డిఎస్పీ నాగరాజు, సిఐ సుబ్బారావు**



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూలై 22)

రిగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ధరించాలని మార్కాపురం సీఐ సుబ్బారావు అన్నారు. మార్కాపురం పట్టణంలో మంగళవారం కార్ స్టాండ్ లోని డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణ మరియు సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. వాహనదారు లను డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంవల్ల ఉపయోగాలు వివరించారు. తనిఖీలో భాగంగా హెల్మెట్ లేకుండ వాహనాలు నడుపుతున్న కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మాట్లాడుతూ హెల్మెట్ అనేది ప్రమాద సమయంలో ప్రతి ఒక్క వాహనదారుడికి అస్త్రంలా ఉపయోగపడుతుందన్నారు. హెల్మెట్ ధరిం చడం ప్రమాదానికి దూరం చేయడమేన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. హెల్మెట్ ధరించకపోతే తలకు తీవ్ర గాయాలు అవడంవల్లే అత్యధిక శాతం ద్విచక్ర వాహనదారులు మృత్యువాత పడుతున్నారని చెప్పారు. మద్యం తాగి ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డు ప్రమాదా లకు గురికావద్దని సూచించారు. విద్యార్థులు, యువత తప్పనిపరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి నాగరాజు ఆధ్వర్యంలో సీఐ సుబ్బారావు పర్యవేక్షణలో సాయంత్రం మాకు పట్టణంలోని పలు ప్రాంతాలలో ట్రాఫిక్ చూసిన డ్రైవ్ నిర్వహించి పెండింగ్ చలానాలను కట్టించారు. పెండింగ్ లో ఉన్నచనాలలో మొత్తం 106 కేసులలో 22,440 రూపాయలు జరిమానా, రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 8 బైకులకు నెంబర్ ప్లేట్లు లేకపోతే కొత్తవి వేయించడం జరిగినది. ఈ స్పెషల్ డ్రైవ్‌లో మార్కాపురం సిఐ సుబ్బారావు, పట్టణ ఎస్ఐ సైదులు బాబు, ఎం రాజమోహన్‌రావు, రూరల్ ఎస్ఐ అంకమ్మరావు, ట్రాఫిక్ ఎస్ఐ అహరోన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూలై 22)



మండలంలోని కొండయాపాలెం, ముగచింతల రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆహారం, పోషకాహార భద్రత పథకంలో భాగంగా 100 శాతం రాయితీతో ప్రభుత్వం వారు సరఫరా చేస్తున్న కంది విత్తనాలను గ్రామ రైతుల అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులని కోరారు. అలాగే ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో వేసినటువంటి పంటలకు తప్పనిసరిగా అందరూ క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. అలాగే అన్నదాత సుఖీభవ –పీఎం కిసాన్ పథకానికి సంబంధించి వెబ్ ల్యాండ్ నందు మీ ఖాతాకి ఆధార్ అనుసంధానం జరగని రైతులు మాత్రం మీ దగ్గరలోని సచివాలయంలో గానీ లేదా మీ సేవా కేంద్రం నందు సంప్రదించి తప్పనిసరిగా అనుసందించు కోవాలని ఆయన రైతులని కోరడం జరిగింది. అదేవిధంగా అన్ని రైతు సేవా కేంద్రాల లో అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ అర్హుల జాబితా అందు బాటలో ఉంచడం అయినది ఆ జాబితా లో మీ యొక్క పేరు ఉందో లేదో కూడా చూడవచ్చునని తెలిపారు. ఇంకా వివరాలు తెలుసు కొనుటకు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి సలహాలు పొందగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు బి ఆదినారాయణరెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## సెలూన్ షాప్‌ను ప్రారంభించిన ఎస్ఐ వి వేమన





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూలై 22)

పట్టణంలోని చిన్న బస్టాండ్ సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన అలీ హెయిర్ కేర్ సెలూన్ షాపును మంగళవారం పొదిలి ఎస్ఐ వి వేమన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లు కోరిన విధంగా చేస్తూ వారి ప్రశంసలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హల్చల్ జహీర్, నాగార్జున అర్జున్ యాదవ్, ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

# వినుకొండలో ఘనంగా అహోరాత్ర రుద్ర పారాయణం

**అహోరాత్ర రుద్ర పారాయణంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూలై 22)



వినుకొండ అర్చకసంఘం పురోహితుల ఆధ్వర్యంలో చేపట్టిన అహోరాత్ర రుద్ర పారాయణం విజయవంతంగా జరిగింది. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మంగళవారం ఉదయం 10గంటల వరకు ఎంతో గొప్పగా నిర్వహించిన బ్రహ్మణులు, అర్చక పురోహితులు అందరిని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విధంగా చక్కటి హోమాలు, యజ్ఞాలు, రుద్రహోమం, లక్ష్మీగణపతి హోమం చక్కగా నిర్వహించడం ఎంతో మంచివిషయం అన్నారు. వాటి ద్వారా రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, పల్నాడు జిల్లా అభివృద్ధిలో ముందుకు పోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా అన్నారు. అహోరాత్ర రుద్ర పారాయణం గొప్ప ఫలితాలు ఇవ్వాలని, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబుకి బలం, అవకాశాలను ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, పురోహిత సంఘం సభ్యులు రమణారావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com



# ఏడాది కాలంలో అద్దంకి పరిధిలోనే
# రూ.110 కోట్లతో రోడ్ల నిర్మాణం

## అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ కూటమి ప్రభుత్వం
## స్కాముల వైసీపీ... చేసేవన్నీ దుష్ప్రచారాలే
## ప్రజల్లో చెడ్డ పేరుతో చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 22)

అద్దంకి నియోజకవర్గ పరిధిలో రూ.110 కోట్లతో రహదారులు నిర్మించినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు కనీసం మరమత్తులకు కూడా నోచుకోలేదని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కనీసం తట్ట మట్టి వేసిన పాపాన కూడా పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. రూ.5.10 కోట్లతో నిర్మించనున్న వెంపరాల - మైలవరం బీటీ రోడ్డుతో పాటు రూ.55 లక్షల జల్ జీవన్ మిషన్ కు ముందుగా మంత్రి శంకుస్థాపన చేశారు. వెంపరాల-మైలవరం తారు రోడ్డును ఐదు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. పంచాయితీరాజ్, నాబార్డ్, ఆర్ అండ్ బీ నిధులతో ఈ రోడ్లను నిర్మించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కిలోమీటర్ రోడ్డును కూడా వేయలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. రోడ్ల వ్యవస్థను కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ చర్యలతో ప్రస్తుతం రోడ్లు వేయాలన్నా కష్టంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. పట్టణాలు, నగరాలతో సమానంగా గ్రామాలు, మారుమూల పల్లెలకూ మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వైసీపీ నాయకులు లిక్కర్ స్కామ్ తో పాటు అన్ని రకాల స్కాముల్లో ఇరుక్కుని కొట్టుమిట్టాడుతున్నారని మంత్రి గొట్టిపాటి వివరించారు. స్కాముల పేరుతో ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకున్న వైసీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై బురద జల్లే కార్యక్రమం చేపట్టారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. దొంగ కార్యక్రమాలు పెట్టి ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. ప్రజలకు మంచి చేసిన వారిని, ఏ విధమైనా మంచీ చెయ్యని వారిని ప్రజలు ఒకే విధంగా చూడకూడదన్నారు. వైసీపీ వికృత చర్యలను ప్రజలు కూడా ఖండించాలన్నారు. మోసం పేరుతో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు తమ ఉనికిని కాపాడుకునేందుకు డ్రామాలాడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. సుమారు 65 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ఏడాదికి రూ.33 వేల కోట్లను పింఛన్లుగా అందిస్తున్నామని, తల్లికి వందనం ద్వారా ఒకే రోజు రూ.10,000 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. వీటితో పాటు ఉచిత గ్యాస్ అందిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిందన్నారు. వైసీపీ చర్యలతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందిస్తున్నామని ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# రహదారి ప్రమాద బాధిత కుటుంబాలకు
# చీఫ్ విప్ జీవీ పరామర్శ, సాయం

## వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా అండగా ఉంటా
## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 22)

నియోజకవర్గం లోని శావల్యాపురం మండలం కనమర్లపూడి వద్ద ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలను ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పరామర్శించి ధైర్యం చెప్పారు. వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామని, ప్రమాదాల నివారణకు ఏం చేయాలో కూడా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంగళవారం ఈ మేరకు డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలసి బాధిత కుటుంబాలను పరామ ర్శించారు. వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. మృతదేహాల వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడిన జీవీ ప్రమాదంలో కారుమంచికి చెందిన ఒకే కుటుంబం నుంచి నలుగురు మృతిచెందగా, మరో నలుగురికి తీవ్ర గాయాలవడం కలచి వేసిందన్నారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ద్వారా మృతుల కుటుంబాలకు రూ. 10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. బాధితుల్లో ఒకరి కి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉందని, వారికి పార్టీపరంగా వచ్చే బీమా పరిహారం వేగంగా వచ్చేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పరంగా కూడా సాయానికి అవకాశం ఉన్న మార్గాలు చూస్తామన్నారు. ఇదే సమయంలో వర్షా కాలం నేపథ్యంలో వాహనాలు డ్రైవ్ చేస్తున్న సమయంలో డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనాలు స్లిప్ అయ్యే ప్రమాదం ఉన్న పరిస్థితుల్లో వేగం విషయంలో నియంత్ర ణ పాటించాలన్నారు. తర్వాత మాట్లాడిన జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు రహదారి ప్రమాదంలో మరణాలు చాలా బాధాకరం. దురదృష్టకరమన్నారు. ఆటోల్లో ఓవర్ లోడ్‌తో ప్రయాణించడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పరువు కోసం కన్నకూతురిని కడతేర్చిన తల్లిదండ్రులు
# ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

ఓ వివాహితుడిని ప్రేమించిందని తెలిసిన తల్లిదండ్రులు కన్నకూతురిని ఎంత మందలించినా వినకపోవడంతో తమ పరువు పోతుందనే భయంతో కూతురిని వారి చేతులతో చంపిన సంఘటనలో తల్లిదండ్రులు పల్నాటి రమేష్, లక్ష్మి దంపతులను తాలుకా సిఐ టి విజయ్‌కృష్ణ అరెస్టు చేసినట్లు తెలిపారు. మంగళవారం తాలుకాపోలీస్ స్టేషన్‌లో ఆయన కేసు వివరాలు మీడియాకు వెల్లడించారు. నగరంలోని జర్నలిస్టు కాలనీలో నివాసం ఉంటున్న పల్నాటి రమేష్, లక్ష్మి దంపతుల కుమార్తె పల్నాటి తనూష (22) ఓ వివాహితుడిని ప్రేమించిందన్నారు. విషయం తెలిసిన ఆమె తల్లిదండ్రులు పలు మార్లు ఆమెను మందలించారు. అయినా ఆమె తల్లిదండ్రుల మాటలు పెడచెవిన పెట్టింది. దీంతో గత్యంతరం లేక తమ పరువు రోడ్డున పడుతుందనే ఆలోచనతో ఈ నెల 16వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో మృతురాలి తండ్రి రెండు చేతులతో గొంతు పిసుకుతుండగా ఆమె తల్లి ఆమె కదలకుండా రెండు కాళ్లు పట్టుకొని చంపి వేశారు. ముద్దాయిలను సోమవారం వారి ఇంటి వద్ద తాలుకా సిఐ టి విజయ్ కృష్ణ అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. కోర్టు వారికి రిమాండ్ విధించిందని తెలిపారు. కేసును త్వరితగతిన చేధించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆటో డ్రైవర్లకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

## ఆటోవాహనదారులు తప్పకుండా ఈ శ్రామ్ కార్డులు చేయించుకోవాలి







(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 22)

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభంలో ఆటో డ్రైవర్లకు పోలీసులు మరియు ఇతర శాఖల అధికారులు కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంభం సీఐ మల్లికార్జున, ఆర్టీవో మాధవరావు పాల్గొని ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి, జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం గురించి వివరించారు. ఆటోకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ఆటో నడిపే వ్యక్తి వద్ద చట్టపరంగా అమోదించిన డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. అలాగే పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో తరలించరాదని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు ఆటోలను ఉపయోగించరాదని, అనుమానిత వ్యక్తులు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు సీఐ మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల ఎస్ఐలు నరసింహారావు, రవీంద్రరెడ్డి, సుదర్శన్, లేబర్ ఆఫీసర్ బాలకాశి, ఆర్టీవో మాధవరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.